నమస్తే తెలంగాణ

నిజామాబాద్

వాతావరణం
గరిష్ఠం 30.0°
కనిష్ఠం 16.5°

ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntnizamabad.com పేజీలు : 20

- నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ
- విశేష స్పందన..
- రంగులమయమైన కలెక్టరేట్ గ్రౌండ్

మొదటి బహుమతి సాధించిన బోధన్‌కు చెందిన మేఘ



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు





ద్వితీయ బహుమతి సాధించిన నగరానికి చెందిన అరుణ

తృతీయ బహుమతి సాధించిన ఆర్మూరు చెందిన చందన

అవనిపై హరివిల్లు

నింగిలోని చుక్కలన్నీ నేలపై తెగిపడినట్లు, హరివిల్లు పుడిమిపైకి దిగి వచ్చినట్లు.. రంగవల్లులు సరికొత్త అనుభూతిని పంచాయి. రంగులన్నీ ఒక్కచోట చేరి ముచ్చటగొలిపాయి. నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం ఇందూరు జిల్లాకేంద్రంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి మహిళలు, యువతులు తరలిరావడంతో కలెక్టరేట్ మైదానం సందడిగా మారింది. అతివలు తమ మునివేళ్లతో పోటాపోటీగా నేలపై అందమైన ముగ్గులను వేసిన తీరు అందరిలో ఆసక్తిని రేకెత్తించింది.

-నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ

వివరాలు 10, 11లో

కలెక్టర్‌గా రామ్మోహన్‌రావు బాధ్యతల స్వీకరణ

2



బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్ రామ్మోహన్‌రావు

జిల్లా కలెక్టర్‌గా ఎం.రామ్మోహన్‌రావు శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఆయనకు బాధ్యతలు అప్పగించారు. కొత్త కలెక్టర్‌ను పలు శాఖల జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిందే తడువు.. పథకాలు, కార్యక్రమాల అమలు గురించి ఆయాశాఖల అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్‌లో చాలా రోజుల నుంచి పనిచేస్తున్న సిబ్బంది గురించి ఆరాతీశారు. అధికారులు పుష్పగుచ్ఛాలతో సత్కరించేందుకు రాగా సున్నితంగా తిరస్కరించారు.

-నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి

ప్రతిజ్ఞలు చేయం.. పనిచేసి చూపిస్తాం..

- రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- రైతులకు 24 గంటల కరెంటు, ఎకరాకు రూ.4 వేలు ఏ సీఎం అన్నా ఇచ్చారా..
- టీఎన్జీవోలపై సీఎంకు ఎనలేని ప్రేమ
- జయశంకర్ సార్ ఆశయాలు సాధిద్దాం
- ఎంపీ కల్వకుంట్ల కవిత
- పలు కార్యక్రమాలకు హాజరు

మానిక్‌బండార్‌లో మాట్లాడుతున్న ఎంపీ కల్వకుంట్ల కవిత





3,20

టీఆర్ఎస్ సర్కారు ప్రతిజ్ఞలు చేయదని.. పనులు చేసి చూపిస్తదని ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. జిల్లాలో శనివారం ఎంపీ విస్తృతంగా పర్యటించారు. డిచ్‌పల్లి మండలం కొరట్‌పల్లిలో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌సార్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన టీఎన్జీవో స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. మాక్లూర్ మండలం మానిక్‌బండార్‌లో రాత్రి నిర్వహించిన 'మన ఊరు-మన ఎంపీ' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. రైతుల అభ్యున్నతికి ఏమేమి చేయాలో అన్నీ చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ సర్కారు.. ఇప్పుడు ప్రేమను ఒలకబోస్తుందని విమర్శించారు.

-నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి

ఇరువురికి 18 వరకు రిమాండ్

శక్కర్‌నగర్ : బోధన్ పట్టణంలోని నాదెల్లి మజీద్‌కు చెందిన ఇనాం భూమిని ఇత రులు అన్యాక్రాంతం చేయడంతో పాటు, రిజిస్ట్రేషన్ చేయించేందుకు యత్నించారు. దీంతో తమకు అందిన సమాచారం మేరకు పలువురు రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసిన విషయం విదితమే.

ఈ సంఘటనలో సదరు మజీద్ కమిటీ నుంచి అందిన ఫిర్యాదులో భాగంగా కేసు నమోదు చేసిన పట్టణ ఎస్‌హెచ్‌వో జి.వెంకటేశ్వర్లు శనివారం ఎండీ మహమ్మద్, సంతోష్ అనే ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఇందులో భాగంగా వీరిని బోధన్ తహసీల్దార్ నందాల గంగాధర్ ఎదుట హాజరు పర్చారు. దీంతో ఈ సంఘటనలో బాధ్యులుగా ఉన్న ఇరువురికి ఈనెల 18 వరకు రిమాండ్‌కు ఆదేశిస్తూ తహసీల్దార్ ఉత్తర్వులు జారీ చేశారు.

'కార్మికురాలిని ఆదుకోవాలి'

శక్కర్‌నగర్ : బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ కు చెందిన ఎన్డీఎస్ఎల్ కార్మికురాలు రాజ్యలక్ష్మి (58) గుండెపోటుతో ఈనెల 5న రాత్రి మృతి చెం దింది. ఆమెకు శుక్రవారం రాత్రి గుండెపోటు రా వడంతో కుటుంబీకులు బోధన్‌లోని ప్రైవేట్ దవాఖానాకు తరలించారు.

ఆమె అప్పటికే మృతి చెం దినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పలువురు నా యకులు రాజ్యలక్ష్మి కుటుంబానికి న్యాయం చే యాలంటూ సబ్‌కలెక్టర్ అనురాగ్ జయంతికి విన్నవించారు. కార్యక్రమంలో రామరాజు, బి.మల్లేశ్, శ్రీనివాస్, ఉపేందర్, రవిశంకర్ గౌడ్, న్యావనందిగోపాల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చేప పిల్లలు విక్రయించిన ఒకరిపై కేసు నమోదు

రెంజల్ : మండలంలోని తాడ్‌బిలోలి గ్రామ శివారులో ఉన్న గోదావరినదిలో వదిలిన చిన్న చేప పిల్లలను పట్టి విక్రయించారు. ఈ మేరకు జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రాజనర్సయ్య ఇచ్చిన ఫిర్యాదుతో ఆర్మూర్‌కు చెందిన శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు రెంజల్ ఏఎస్సై వెంకన్న శనివారం తెలిపారు. పాండ్రీలతో పట్టి చేపలను వేటాడుతున్న వారి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు ఏఎస్సై వెంకన్న తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరు మృతి



ప్రవీణ్‌కుమార్(ఫైల్)

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గ్రామానికి చెందిన గోరంట్ల ప్రవీణ్‌కుమార్ చికిత్స పొందుతూ హైదరాబాద్ నిమ్స్‌లో మృతి చెందాడని ఎస్సై పూర్ణేశ్వర్ తెలిపారు. కారు, డీసీఎం వ్యాన్ ఎదురెదురుగా వచ్చి ఢీ కొనడంతో కారులో ఉన్న ప్రవీణ్ కుమార్ తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో స్థానికులు నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే ఆయన పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. కోమాలో ఉన్న ప్రవీణ్ కుమార్ శనివారం సాయంత్రం మృతి చెందాడని ఎస్సై తెలిపారు. అతడికి భార్య మేరీ, కొడుకు రాజశేఖర్, ఒక కుమార్తె ఉన్నారు. ప్రవీణ్‌కుమార్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అందరితో కలిసి మెలసి ఉండే ప్రవీణ్, మొరం కాంట్రాక్టర్‌గా పని చేస్తూ మంచి పేరు సంపాదించుకున్నారు.

రైతులను మోసం చేసి వడ్ల వ్యాపారి పరారీ

- వారం రోజులుగా ఫోన్ స్విచ్ఛాఫ్
- తాజాగా రైతులకు ఐపీ నోటీసులు



వివరాలు వెల్లడిస్తున్న బాధిత రైతులు

నవీపేట :

ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన ధాన్యం దళారి పాలైంది. రైతులను నమ్మించి ధాన్యం కొనుగోలు చేసిన ఓ వడ్ల వ్యాపారి రూ.45 లక్షలతో ఉడాయించడమే కాకుండా కోర్టు నుంచి ఐపీలను పంపించడంతో బాధిత రైతులు లబోదిబోమంటు దిగాలు చెందుతూ బోరున విలపిస్తున్నారు. బాధితులు చల్ల కృష్ణారెడ్డి, పాండురంగారావు, అనంత్‌రావు, వెంకట్‌రావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రెంజల్ మండల కేంద్రానికి చెందిన దళారి అహ్మద్ యోగేశ్ పది రోజుల క్రితం రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేశారు. డబ్బులను నేరుగా ఖాతాలో జమ చేస్తానని నమ్మబలికాడు. వారం రోజుల నుంచి ధాన్యం డబ్బులను అడిగేందుకు ప్రయత్నం చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పెట్టాడు. మూడు రోజుల క్రితం రెంజల్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిస్తే మీ డబ్బులు ఎక్కడికీ పోవని, మీకు ఇస్తామని చెప్పారని రైతులు తెలిపారు. ఈ విషయమై తాము నవీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు చెప్పారు. శనివారం కోర్టు నుంచి ఐపీ నోటీసులు పంపించారని విలపిస్తూ చెప్పారు. అప్పులు చేసి పంట పండించ కొంటే దిగుబడి, పెట్టుబడి రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు వడ్ల వ్యాపారి ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా నట్టేట ముంచారని లబోదిబోమంటున్నారు. ఈ క్రమంలో నవీపేట మండలంలో 33 మంది రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి రూ.45 లక్షలకు టోకరా వేసి పారి పోయారని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 మంది రైతులకు కోర్టు నుంచి శనివారం నోటీసులు అందాయని అన్నారు. కోర్టు నుంచి వచ్చిన ఐపీ నోటీసులను స్థానిక విలేకరులకు చూయించారు.

గాంధీనగర్‌కు చెందిన రైతు చల్ల కృష్ణారెడ్డి ఒక్కరికే రూ.10.66 లక్షలు ఇవ్వాల్సి ఉంది. తమ డబ్బులను ఇవ్వకుంటే కోర్టు ప్రాంగణంలోనే క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకొంటామని బాధిత రైతులు అన్నారు. ఈ విషయం పై ఫిర్యాదు అందిందని ఎస్సై నరేశ్ చెప్పారు.

విద్యుదాఘాతంతో యువ రైతు దుర్మరణం



శ్రీనివాస్ మృతదేహం, ఇన్‌సెట్‌లో ఫైల్ ఫొటో

దోమకొండ : దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీబీపేట మండలం కోనాపూర్ గ్రామంలో ఒక రైతు విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు దోమకొండ ఎస్సై నరేందర్ శనివారం తెలిపారు. కోనాపూర్ గ్రామానికి చెందిన చెప్యాల శ్రీనివాస్(30) రోజు మాదిరిగా వ్యవసాయ పనుల నిమిత్తం బోరుబావి వద్దకు వెళ్లాడు. పక్కనే ఉన్న అతడి పెద్ద నాన్న పెద్ద పాపయ్యకు చెందిన విద్యుత్తు సరఫరా చేసే సర్వీస్ వైరు తెగిపోయింది. దీంతో శ్రీనివాస్ ఆ వైరు జాయింట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు చేతుపై పడి విద్యుత్ షాక్‌కు గురైనట్లు తెలిపారు. విద్యుత్ షాక్ తగిలి స్పృహ కోల్పోయినట్లు తెలిపారు. వాహనంలో కామారెడ్డి ఏరియా దవాఖానకు తీసుకెళ్లడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అతడికి భార్య మంజుల, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు మరణించడంతో బాధిత కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శవ పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

సీఐల బదిలీల్లో మార్పులు

నిజామాబాద్ క్రైం : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పరిధిలో శుక్రవారం ఆరుగురు సీఐలను నియమిస్తూ ఉత్తర్వులు వెలువరించిన ఐజీ స్టీఫెన్ రవీంద్ర వాటిలో మార్పులు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నాటి ఉత్తర్వులో నిజామాబాద్ జిల్లాలోని స్పెషల్ బ్రాంచ్ విభాగానికి పి.మధు, టాస్క్‌ఫోర్స్ విభాగానికి ఇ.జగదీశ్, మహిళా పోలీస్ స్టేషన్‌కు కె.నరేందర్ రెడ్డి, సీసీఎస్‌కు జి.నరేందర్‌ను నియమిస్తూ డిపార్ట్‌మెంట్ ఆర్డర్ జారీ చేశారు. శనివారం నాటి మ రో ఉత్తర్వులో నిజామాబాద్ స్పెషల్ బ్రాంచ్ విభాగంలోని పి.మధు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ నరేందర్ రెడ్డిని హైదరాబాద్ మెయిన్ ఇంటలిజెన్స్ విభాగం ఇన్‌స్పెక్టర్లుగా బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జె.రాజశేఖర్ హైదరాబాద్ సిటీ నుంచి నిజామాబాద్ స్పెషల్ బ్రాంచ్‌కు, శ్రీరామ్ విజయ్‌కుమార్ నిజామాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా, కె.చందర్ రాథోడ్‌ను నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.

కలెక్టర్‌గా రామ్మోహన్‌రావు బాధ్యతల స్వీకరణ



నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి : జిల్లా కలెక్టర్‌గా ఎం. రామ్మోహన్‌రావు శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఆయనకు బాధ్యతలు అప్పగించారు. కొత్త కలెక్టర్‌ను ఆయాశాఖల జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, సెక్షన్ ఇన్‌చార్జిలు మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లో చాలా రోజుల నుంచి పనిచేస్తున్న సిబ్బంది గురించి ఈ సందర్భంగా కొత్త కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దీనిపై జేసీ కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. ఎక్కువ కాలం పనిచేస్తున్న సిబ్బంది ఒకే సెక్షన్ నిర్వహిస్తున్నారా? వివిధ సెక్షన్స్ నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఇన్‌చార్జి కలెక్టర్‌గా పనిచేసిన జేసీ రవీందర్‌రెడ్డి ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ, రెవెన్యూ సర్వే, అభివృద్ధి కార్యక్రమాలను అమలు తీరు, ప్రగతిని నూతన కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వైద్యుల బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్యసేవల గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట్‌ను అడిగి తెలుసుకున్నారు. గతంలో ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు 22శాతం ఉండగా .. కేసీఆర్ కిట్ అమలుతో 60శాతానికి పెరిగాయని, వంద శాతం ఇమ్యునైజేషన్ ప్రక్రియలో ప్రతి రోజు కార్యక్రమాలు పీహెచ్‌సీల్లో అమలు చేస్తున్నామని, గతంలో బుధ, శని వారాలు ఉండగా ప్రతి రోజు ఇమ్యూనైజేషన్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు డీహెచ్‌ఎంవో కొత్త కలెక్టర్‌కు వివరించారు.

తొలిరోజే హల్‌చల్...

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్‌రావును పలువురు అధికారులు పుష్పగుచ్ఛాలతో సత్కరించేందుకు రాగా, వారిని సున్నితంగా తిరస్కరించారు. పుష్పగుచ్ఛాల స్వీకరణను నిరాకరించారు. కలెక్టరేట్‌లోని పలు శాఖలను ఆయన స్వయంగా పరిశీలించి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఉద్యోగులతో మాట్లాడారు.

టోల్‌ఫ్రీ నంబర్‌కు ఎన్ని ఫిర్యాదులు వచ్చా యి? ఫిర్యాదుల పరిష్కారాలు ఎలా ఉన్నాయని తెలుసుకున్నారు. డీఆర్వో విభాగాన్ని పరిశీలించి అక్కడి అధికారులతో మాట్లాడారు. వీడియో కాన్ఫరెన్సు హాల్‌ను పరిశీలించారు. తొలిరోజే అధికారులు, సిబ్బందిపై ఆరా తీయడం ప్రభుత్వ శాఖల్లో చర్చనీయాంశమైంది. ఎక్కువ కాలం జిల్లాలో తిష్టవేసిన అధికారుల వివరాలు తెలుసుకోవడం శాఖాపరమైన ప్రక్షాళనకు ఆయన సిద్ధమవుతున్నారన్న సంకేతం ఇచ్చింది.

పరిశుభ్ర నగరంగా నిజామాబాద్..

నిజామాబాద్ పరిశుభ్రంగా ఉండాలని, నగరాన్ని చూడగానే ఆశ్చర్యపోయే విధంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ రామ్మోహన్‌రావు మున్సిపల్ కమిషనర్ జాన్ శాంసన్‌ను ఆదేశించారు. చెత్త సేకరణ, శానిటేషన్ పనితీరు బాగా ఉండాలని, మొత్తం ఎన్ని టన్నుల చెత్తను సేకరిస్తున్నారని, నగర జనాభా ప్రకారంగా ఎంత వస్తుందని కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. నగరంలో చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. నల్లాల ద్వారా నీటిని సరఫరాపై ఆరాతీశారు. మిషన్ భగీరథ నాన్ కవరేజ్ లేని ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పైపులైన్ పూర్తయిన వెంటనే వార్డుల, ప్రభుత్వ రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ పైపులైన్ వేసే సందర్భంలో నగర ప్రజలకు తాగునీరు ఇతర సమస్యలు ఎదురు కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగర అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో రూ. 200కోట్లను మంజూరు చేసిందని కమిషనర్ వివరించారు. నగరం అమృత్ పథకానికి ఎంపికైనందున నిధులకు ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. నగరానికి ఐదు కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను కార్పొరేషన్‌లో కలపాలని ఇటీవల నిజామాబాద్ పట్టణ అభివృద్ధి సంస్థ (నుడా)ఏర్పాటుకు ప్రభుత్వం జీవో విడుదల చేసినందున సంబంధించిన స్టాఫ్ ప్యాటర్న్ నిర్ణయించలేదని చెప్పారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా చేపట్టిన రెండు పడకల గదుల నిర్మాణాలకు వేగ వంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాలో ఎన్ని రోడ్లు మంజూరు అయ్యాయి? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న, నూతన రోడ్ల నిర్మాణాలకు నిర్దేశిత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఎస్‌ఈ మధుసూదన్‌రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు.

కలెక్టర్‌ను కలిసిన బోధన్ సబ్ కలెక్టర్...

బోధన్ సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి కలెక్టర్ ఎం.రామ్మోహన్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ వెంట ఏవో శ్రీధర్, సూపరింటెండెంట్లు రశీద్, రజాక్, అనిల్, ఎన్ఐసీ జిల్లా అధికారి రాజగోపాల్, ఈ డిస్ట్రిక్ మేనేజర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా: కలెక్టర్

అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని కొత్త కలెక్టర్ ఎం. రామ్మోహన్‌రావు అన్నారు. శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. అధికారులు తమ శాఖకు సంబంధించిన సంక్షేమ, అభివృద్ధి పనులను నిబద్ధతతో, అంకితభావంతో అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత పథకాలు, కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యాన్ని సహించమన్నారు. ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ రవీందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్‌ఈ ప్రేమ్‌కుమార్, జడ్పీ సీఈవో గోవింద్, డీఎంహెచ్‌వో వెంకట్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి స్వరూపారాణి, జేడీ వాజిద్ హుస్సేన్, డీసీవో శ్రీనివాస్‌రెడ్డి, హార్టికల్చర్ డీడీ సునందరాణి, కార్మికశాఖ ఉప కమిషనర్ చతుర్వేది, సీపీవో రాములు, డీఐసీ జీఎం శాంతికుమార్, సమాచార శాఖ ఇంజినీరింగ్‌తో పాటు డిప్యూటీ ఈఈ రాములు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రమేశ్, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్ ఆశయాలు కొనసాగిద్దాం

ఎంపీ కల్వకుంట్ల కవిత


విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంపీ కవిత, ఎమ్మెల్యే బాజిరెడ్డి


గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎంపీ కవిత


మాట్లాడుతున్న ఎంపీ కల్వకుంట్ల కవిత

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : తెలంగాణ సిద్ధాంతకర్త, దివంగత జయశంకర్ సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. మండలంలోని కొరట్‌పల్లిలో శనివారం జయశంకర్‌సార్ కాంస్య విగ్రహాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆమె ఆవిష్కరించారు. గ్రామంలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పార్టీ జెండాను ఎగురవేసి అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కొరట్‌పల్లి గ్రామస్తులు చురుగ్గా పాల్గొన్నారని అభినందించారు. గ్రామాభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తానన్నారు. 2004లో సీఎం కేసీఆర్ అమరవీరులస్తూపం ఆవిష్కరించారని, తర్వాత ఇదే గ్రామంలో సార్ విగ్రహం ఆవిష్కరించడం గర్వంగా ఉందన్నారు. గతంలో కొరట్‌పల్లిలో 221 మందికి పింఛన్లు వచ్చేవని, ప్రస్తుతం 551 మందికి పింఛన్లు ఇస్తున్నట్లు చెప్పారు. మిషన్ కాకతీయ ద్వారా గ్రామంలో 3 చెరువులను రూ. 1.30 కోట్లతో పునరుద్ధరించినట్లు తెలిపారు. గ్రామంలో అవసరం ఉన్న చోట నీటి ట్యాంకుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ దవాఖానల్లోనే గర్భిణులు ప్రసవాలు చేసుకోవాలని కోరారు. గ్రామంలో వచ్చే ఏడాది ఇంగ్లిష్ మీడియం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని కోరారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి మనోహరాబాద్‌లో చిన్నారులకు అల్పాహార కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారికి సైతం అల్పాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామంలో ఇదివరకే ఎమ్మెల్సీ వీజీగౌడ్ రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించిన దృష్ట్యా శుభకార్యాలు నిర్వహించుకునేందుకు షెడ్డు కోసం తన కోటా నుంచి రూ.25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మల్లన్నగుడి నిర్మాణానికి రూ.5 లక్షలు, ముదిరాజ్, మొటాడిరెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘ భవనాలకు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామంలో 37 మందికి పింఛన్లు రావడం లేదని తనకు దరఖాస్తులు అందజేశారని, అర్హులకు పింఛన్లు అందించాలని ఎంపీడీవో మర్రి సురేందర్‌ను ఎంపీ ఆదేశించారు. గ్రామంలో 55మంది ఇండ్ల నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని విన్నవించారని, అర్హులకు డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.

పైప్‌లైన్ల ద్వారా సాగునీరు...

అనంతరం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. మంచిప్ప రిజర్వాయర్ నుంచి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల రైతులకు సాగునీటిని పైపుల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. మహారాష్ట్ర ,మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో లేని విధంగా ఇజ్రాయిల్ టెక్నాలజీతో పైపుల ద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని ఎంపీకి విన్నవించారు. కొరట్‌పల్లి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

గ్రామాభివృద్ధికి కృషిచేస్తా...

ఎమ్మెల్సీ వీజీగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొరట్‌పల్లి గ్రామస్తులు ముందుండి ఉద్యమించారని కొనియాడారు. గ్రామ అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తాన్నారు. అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను వీడీసీ సభ్యులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ ముజీబొద్దీన్, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దాదాన్నగారి విఠల్‌రావు, కార్యదర్శి ప్రొఫెసర్ గోపాలం విద్యాసాగర్ రావు, ఎంపీపీ దాసరి ఇందిర, అప్పాల రాజన్న, జడ్పీటీసీ అయిత సుజాత, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు, సర్పంచి చెమ్మెటీ బాగిర్థ, వైస్ ఎంపీపీ ముత్తన్న , టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శక్కరికొండ కృష్ణ, మాజీ జడ్పీటీసీ కులాచారి దినేశ్, నట్ట భోజన్న, హన్మంత్ రెడ్డి, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షుడు కలగర శ్రీనివాస్‌రావు, పార్టీ నాయకులు జీనియస్ నారాయణ రెడ్డి, పద్మారావు, లక్ష్మీనారాయణ, లక్ష్మీనర్సయ్య, ఒడ్డెం నర్సయ్య, గంగరత్నం, ఏజీ గౌడ్, దేశ్‌పెద్ది శ్రీనివాస్‌రావు, సురేశ్, సతీష్, టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు ప్రభాకర్, వీడీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి ఘనస్వాగతం...

కొరట్‌పల్లిలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఎంపీ కవితకు సుద్దులం గంగపుత్ర సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. చేపల వలలను కర్రలతో పైకెత్తి గంగమ్మ ఆలయం వరకు ఎంపీకి స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి యజ్ఞశాల, ప్రహరీకి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

కల్యాణ మండపం నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు...

సుద్దులం గ్రామ శివారులో ఇది వరకే నిర్మించిన కల్యాణ మండపం పక్కన షెడ్డు నిర్మాణానికి తన కోటా నుంచి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎంపీ కవిత ప్రకటించారు. కొరట్‌పల్లి వెళ్తున్న ఎంపీ కవితకు కల్యాణ మండపం వద్ద సర్పంచి సుంకం మోహన్, టీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జీనియస్ నారాయణరెడ్డి స్వాగతం పలికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంపీని సర్పంచి, వీడీసీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఎంపీ కవితకు పుష్పగుచ్ఛం అందించిన చిన్నారి


ఎంపీ కవితకు పుష్పగుచ్ఛం అందిస్తున్న చిన్నారి

డిచ్‌పల్లి మండలంలోని కొరట్‌పల్లిలో దివంగత జయశంకర్ సార్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ కల్వకుంట్ల కవితకు సభా వేదికపై టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు చిరంజీవి కూతురు చైతన్య పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపింది. దీంతో కవిత ఆ చిన్నారి ఎత్తుకొని గ్రూప్ ఫొటో దిగారు.

టీఎన్జీవోలపై సీఎం కేసీఆర్‌కు ఎనలేని ప్రేమ



మాట్లాడుతున్న ఎంపీ కల్వకుంట్ల కవిత, దేవీప్రసాద్, టీఎన్జీవో నాయకులు




నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ: టీఎన్జీవోలు ప్రభుత్వ కుటుంబ సభ్యులని ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన టీఎన్జీవో స్టాండింగ్ కమిటీ సమావేశానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం, ఉద్యోగులు వేర్వేరు కాదన్నారు. దీపం, వెలుతురుకు ఉన్న మాదిరిగా ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య బంధం ఉంటుందన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను అమలు చేసేది ఉద్యోగులేనన్నారు. టీఆర్‌ఎస్ సర్కారు ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. 70 ఏళ్ల చరిత్ర కలిగిన టీఎన్జీవో సంఘం ఉద్యోగుల కోసం పోరాటం చేస్తూనే.. తెలంగాణ సమాజం కోసం పనిచేస్తున్నదని కొనియాడారు. 1969లో తొలిదశ తెలంగాణ ఉద్యమం ఎగిసి వెనక్కి పోయిందని, 2001లో మలి ఉద్యమం మొదలై విజయం సాధించామన్నారు. కొందరు రాజకీయ నాయకుల ఆలోచన విధానం మారినప్పటికీ.. ఉద్యమంలో తమ వంతు పాత్రను పోషించిన సంఘం టీఎన్జీవోది అన్నారు. 610 జీవో సాధించిన ఘనత టీఎన్జీవో సంఘానికే దక్కుతుందన్నారు. 14ఏళ్లు నిప్పును చేత్తో పట్టుకొని ఉద్యమం చేశారు కాబట్టే సీఎం కేసీఆర్‌కు టీఎన్జీలంటే ఎనలేని ప్రేమ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాలకు స్వస్తి పలికినా.. రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనసాగిస్తోందన్నారు. అంగన్‌వాడీ వర్కర్లను ఆదుకున్న తీరును ఎంపీ కవిత ఉదహరించారు. అంగన్‌వాడీలకు కొన్ని సమస్యలు మిగిలిపోయాయని, వాటిని సీఎం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. కలెక్టరేట్ గ్రౌండ్‌లో నిర్వహించిన దీక్షాదివస్ కార్యక్రమానికి టీఎన్జీవోలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని తెలిపారు. ఇది సీఎం కేసీఆర్ అన్నా... టీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నా వారికి ఎంత ప్రేమ ఉందో తెలియజేసిందన్నారు. రూ.కోటితో టీఎన్జీవో భవన్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు, ఉద్యోగుల వైద్య సదుపాయాల కోసం త్వరలో వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.



జిల్లాకేంద్రంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు, టీఎన్జీవో నాయకులు

టీఎన్జీవో క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఎంపీ కవిత..

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎంపీ కవిత ఆవిష్కరించారు. రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో జిల్లా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వీజీగౌడ్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, టీఎన్జీవోస్ రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్, అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, మేయర్ ఆకుల సుజాత, కలెక్టర్ రామ్మోహన్‌రావు, జేసీ రవీందర్‌రెడ్డి, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి మామిళ్ల రేచల్, జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, నగర శాఖ అధ్యక్షుడు ప్రతాప్, కొండల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి దాదన్నగారి విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల పునరుద్ధరణకు కృషి : ఎమ్మెల్యే





కొరట్‌పల్లిలో పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సిరికొండ గ్రామస్తులు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: మండలంలోని కొరట్‌పల్లి గ్రామంలో మిషన్ కాకతీయ ఫేస్-3 పథకం కింద మంజూరైన మూడు చెరువుల పనులకు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మూడు చెరువులకు రూ. కోటి30లక్షలు మంజూరయ్యాయని అన్నారు. గత ప్రభుత్వాలు చెరువులను పట్టించుకోకపోవడంతో పూడిక పెరిగి చెరువులు అధ్వాన్నస్థితికి చేరయన్నారు. సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయ పథకం ద్వారా కోట్లాది రూపాయలు మంజూరు చేయడంతో చెరువులు మరమ్మతులకు నోచుకొని పూర్వ వైభవాన్ని సంతరించుకున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి ఇందిర, సర్పంచి చెమ్మెటి బాగిర్థ, ఎంపీడీవో మర్రి సురేందర్, తహసీల్దార్ శేఖర్, మండల అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఒడ్డెం నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ రెడ్డి, టీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు చిరంజీవి, గ్రామ నాయకుడు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పాటుపడతా..

సిరికొండ: సిరికొండ గ్రామాభివృద్ధికి అన్ని విధాలుగా పాటుపడతానని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని రజక, మాల సంఘం సభ్యులు కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలని సంఘం కోరడంతో ఎమ్మెల్యే స్పందిస్తు కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధులు, గ్రామాభివృద్ధి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బోయిడి ప్రకాశ్, సంఘాల సభ్యులు నాగేశ్, కిషన్, రాజ గంగారాం,రమేశ్, సాయన్న, రజక సంఘం, మాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామసభలు



మాధవనగర్‌లో మాట్లాడుతున్న అధికారులు



తొర్లికొండలో మాట్లాడుతున్న అధికారులు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: మండలంలోని మెంట్రాజ్‌పల్లి, సాంపల్లి, బీబీపూర్, దూస్‌గాం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు శనివారం నిర్వహించారు. పంచాయతీకి సంబంధించిన జమ, ఖర్చు వివరాలను సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో సర్పంచులు శాదలక్ష్మి, మోహన్‌రెడ్డి, సుందర్ సింగ్, జయదుర్గేశ్, ఎంపీటీసీలు శకుంతల, లలిత, నల్లవెల్లి లక్ష్మి, సాయన్న, పంచాయతీ కార్యదర్శులు సంతోష్ రెడ్డి, కవిత, లక్ష్మి పాల్గొన్నారు.

మాధవనగర్‌లో..

నిజామాబాద్ రూరల్: పాంగ్రా, మాధవనగర్, బ్యాంకు కాలనీ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేయాలని సర్పంచి భీంసింగ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ప్రజలు తీర్మానించారు. సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మించి తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. మల్కాపూర్ (ఎ) గ్రామంలో సర్పంచి పద్మారెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. విండో చైర్మన్ ప్రమోద్‌కుమార్, కార్యదర్శులు గంగాధర్, లక్ష్మీకాంత్‌రెడ్డి, వార్డు మెంబర్లు నరసింహాచారి, తూంపల్లి శ్రీనివాస్, మధుగౌడ్, అధికారులు పాల్గొన్నారు.

తూంపల్లిలో..

సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో సర్పంచి బూస దేవరాజు అధ్యక్షతన శనివారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ వ్యక్తి గత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి శివ, కార్యదర్శి దయానంద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోర్గాంలో..

మోపాల్: మండలంలోని బోర్గాం, మంచిప్ప, సిరిపూర్ గ్రామాల్లో సర్పంచులు సాయిలు, సునీత, కళావతిల అధ్యక్షతన శనివారం గ్రామసభలు నిర్వహించారు. కార్యదర్శులు గ్రామాల వార్షిక నివేదికలను చదివి వినిపించారు.

తొర్లికొండ, సికింద్రాపూర్‌లో..

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ, సికింద్రాపూర్ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు మంజుల, చంద్రగిరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన శనివారం గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాభివృద్ధి నివేదికలను, ఆదాయ వ్యాయాయలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో బ్రహ్మానందం, ఎంపీటీసీలు రాజశేఖర్, కుంచాల రాజు, కార్యదర్శులు రాజేశ్వర్, కృష్ణయ్య, ఉప సర్పంచులు భాస్కర్, జగదీశ్వర్, అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు పొంది మొదటి సారిగా టీయూకి వచ్చిన కాకతీయ విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్ మనూజ దేవిని రిజిస్ట్రార్ ఆచార్య కె.శివశంకర్ శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ.. ఈ అవార్డుతో తన అధ్యాపక వృత్తిలోనూ, పరిశోధనలోనూ, మహిళా సంక్షేమ దిశగా కృషి చేయడంలో బాధ్యత పెరిగిందన్నారు.

నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు టీయూ వలంటీర్లు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: ఢిల్లీ సమీక్ష నోయిడా ప్రాంతంలో నిర్వహించే నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు టీయూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఎంపికైనట్లు ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణాబాయి తెలిపారు. టీయూలోని 103 ఎన్ఎస్ఎస్ యూనిట్ల నుంచి అత్యున్నత ప్రతిభ కనబర్చిన వలంటీర్లు అజారొద్దీన్, సాయిలు, గిరిజన ప్రభుత్వ కళాశాల నుంచి యోగేశ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్మూర్ నుంచి పవన్‌ను జాతీయ స్థాయి యువ జనోత్సవాలకు ఎంపిక చేశామన్నారు. యూత్ ఫెస్టివల్‌కు వెళ్తున్న వలంటీర్లను రిజిస్ట్రార్ శివశంకర్ అభినందించారు.

ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎన్నిక

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: టీయూ ఏబీవీపీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూర్యవంశీ మాణిక్, ప్రధాన కార్యదర్శిగా టి.నరేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలి



పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న అబ్బస్వామి

ఇందల్వాయి: ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని మండల విద్యాధికారి అబ్బస్వామి అన్నారు. మండలంలోని జ్ఞాన వాగ్దేవి పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల గదులు విశాలంటే ఉండాలని అన్నారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన చేయించాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్, ప్రిన్సిపాల్ ఓంకార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

జక్రాన్‌పల్లి: సీఎం కేసీఆర్ కార్యాలయం నుంచి మంజూరైన రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలంలోని మునిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి ధర్మన్నకు, లక్ష్మణ్‌కు సర్పంచి బాయి సాయన్న శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ బాధితులను అండగా నిలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ హుస్సేన్, టీఆర్ఎస్ నాయకుడు చిన్న సాయారెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవ

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ గ్రామంలో ఉన్న స్వయంభు శిలాతీర్థ శ్రీనివాసస్వామి ఆలయంలో గ్రామ, ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారికి శనివారం పల్లకీ సేవా నిర్వహించారు. కొండ చుట్టూ స్వామివారిని ఊరేగించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ, గ్రామ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గురుకులంలో హెల్త్ క్యాంపు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జాతీయ ఆయుష్ మిషన్ స్కూల్ హెల్త్ ప్రోగ్రాం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గురుకుల విద్యార్థినులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ నామ్ కో-ఆర్డినేటర్ ఆయుష్, డాక్టర్ డీఎస్ రమణా మోహన్ మాట్లాడుతూ .. యోగా ఉపయోగాలను విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి రావు, మమత, జ్యోత్స్న, డాక్టర్ సుబూర్, సిబ్బంది ధనలక్ష్మి, చంద్రశేఖర్, మురళి, ఉమాప్రసాద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, హెచ్ఎం వసంత పాల్గొన్నారు.

మహాసభకు తరలిరావాలి



మాట్లాడుతున్న నాయకులు

ధర్పల్లి: హైదరాబాద్‌లో ఈ నెల 28న చేపట్టే రెడ్డిల మహాసభకు తరలిరావాలని రెడ్డి సంఘం నాయకులు కోరారు. గురువారం రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ధర్పల్లికి వచ్చిన నాయకులు మండలంలోని రెడ్డి సంఘం నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రెడ్డిల్లో చాలా మంది వెనుకబడి ఉన్నారని వారికి స్వయం ఉపాధి, సహకార రంగాల్లో చేయూతనందించాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే బాజిరెడ్డి రాక

జక్రాన్‌పల్లి: తెలంగాణ జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే మండల స్థాయి భజన పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రానున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రొసీడింగ్ అందజేత



ప్రొసీడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్సీ

సిరికొండ: సిరికొండ గ్రామాభివృద్ధి కమిటీకి అభివృద్ధి పనులకు రూ. లక్ష నిధుల ప్రొసీడింగ్‌ను ఎమ్మెల్సీ వీజీ గౌడ్ సభ్యులకు శనివారం అందజేశారు. ఎంపీపీ బోయిడి మంజుల, ఉప సర్పంచి ఎన్నం రాజారెడ్డి, తూంపల్లి ఎంపీటీసీ దాసరి లింగం, సొసైటీ వైస్ చైర్మన్ మైలారం గంగారెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు రాజా గౌడ్, గ్రామ కమిటీ సభ్యులు రామాస్వామి గౌడ్, రాజగంగారాం, బోయిడి ప్రకాశ్, గ్రామస్తులు పోశన్న ఉన్నారు.

వెజ్ బిర్యానీ భోజనం ప్రారంభం



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న సర్పంచి

నిజామాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి శనివారం మధ్యాహ్న భోజనం కింద వెజ్ బిర్యానీ వడ్డించే కార్యక్రమాన్ని ముబారక్‌నగర్ సర్పంచి పద్మావతి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్ శ్యామల, హెడ్మాస్టర్ గడ్డ మనోహర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బోధన్

ntnews.com ntnizamabad.com

ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

బోధన్, నమస్తే తెలంగాణ : ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కమిషనర్ అజ్మీరాస్వామి నాయక్, మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, డీఈఈ లింగంపల్లి శివానందం అన్నారు. బోధన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య సిబ్బందితో పనులను చేయిస్తున్నారు. పట్టణంలోని 35 వార్డులతో పాటు బస్టాండ్, బస్ డిపో, రైల్వేస్టేషన్ ప్రాంతాలను శుభ్రం చేయించారు. పట్టణం, శక్కర్‌నగర్‌లోని మారుమూల ప్రాంతాల్లో సైతం పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. తాగునీటి సరఫరా పైప్‌లైన్ లీకేజీలకు సైతం మరమ్మతులు చేయిస్తున్నారు. కాలనీల్లో బహిరంగ మల మూత్ర విసర్జనకు ప్రజలు దూరంగా ఉండాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. శనివారం కొనసాగిన పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ అజ్మీరాస్వామి నాయక్‌తో పాటు డీఈఈ లింగంపల్లి శివానందం, ఏఈలు ఉన్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత

బోధన్ రూరల్ : బోధన్ మండలంలోని మందర్న గ్రామ శివారులో మంజీర నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్టు బోధన్ రూరల్ ఎస్సై అశోక్‌రెడ్డి తెలిపారు. మంజీర నది నుంచి అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని డ్రైవర్‌తో పాటు వాహన యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతి లేకుండా ఎవరైన ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



నీలాలో రాస్తారోకో చేపడుతున్న దృశ్యం

రెంజల్ : మహారాష్ట్రలోని భీమా కోరెగావ్‌లో దళితులపై జరిగిన దాడిలో నిందితులను కఠినంగా శిక్షించాలని మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం నవీపేట్-కందకుర్తి ప్రధాన రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. దాడిలో దళితులు తీవ్రంగా గాయపడ్డారని, వారికి రక్షణ కల్పించాలని వారు కోరారు. మాలమహానాడు నాయకులు లింగం, సాయిలు, సురేశ్ పాల్గొన్నారు.

జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలి

నవీపేట : గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతి ఒక్కరూ జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలని తపాల శాఖ నిజామాబాద్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ సుచిస్మిత స్వైన్ అభిప్రాయపడ్డా రు. మండలంలోని జన్నేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గాంధీనగర్ శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై బీమా కట్టిన వారికి బాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, బినోలా సొసైటీ చైర్మన్ వి.కిశోర్‌రావు, బీపీఎం సుధాకర్‌రావు, ఎంపీటీసీ సూరిబాబు, జన్నేపల్లి ఉప సర్పంచి వీరేందర్‌రావు, నాయకులు సంజీవ్‌రావు, నర్సయ్య, ప్రభాకర్‌రావు, సుదర్శన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాదపూజ



తల్లిదండ్రులకు పాద పూజ చేస్తున్న స్వాములు

కోటగిరి : తల్లిదండ్రులకు మించిన దైవం లేదని పోతంగల్ గురుస్వామి శంకర్‌సార్ అన్నారు. 41 రోజుల పాటు అయ్యప్ప మాలధరించి శనివారంతో దీక్ష పూర్తి అయిన సందర్భంగా పోతంగల్ శ్రీసాయిబాబా మందిరం ఆవరణలో ఇరుమడి కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకు ముందే అయ్యప్ప స్వాములు వారి తల్లి దండ్రులకు పాద పూజ చేశారు. అనంతరం ఇరుముడి కార్యక్రమం జరిగింది. దీంతో పాటు కోటగిరి మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిదానంలో కూడా స్వాములు పడిపూజ చేసి శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో రాధాకృష్ణా, చిత్తరి శ్రీనివాస్, నరేశ్‌గౌడ్, రమణరెడ్డి, బీర్కూర్ గంగాధర్, కాయపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం



మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

శక్కర్‌నగర్ : మహారాష్ట్రలోని అంబేకోరేగాంలో ఈ నెల 1న జరిగిన సంఘటనను నిరసిస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు చేట్టారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీఎం మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుణప్రసాద్, ఫ్లోర్‌లీడర్ ఆబేద్ అహ్మద్, రవీందర్‌రెడ్డి, రవిశంకర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, హరికాంత్‌చారి, విష్ణువర్ధన్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కోటగిరి : మండలంలోని జల్లాపల్లి గ్రామ సమీపంలో పేకాటరాయుళ్లను పట్టుకున్నట్లు కోటగిరి ఎస్సై రాజ్‌భరత్‌రెడ్డి తెలిపారు. కాలువ కట్టపై గ్రామానికి చెందిన పలువురు పేకాట ఆడుతుండగా స్థావరంపై దాడులు చేశామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎనిమిది మంది పేకాటరాయుళ్లను పట్టుకుని అరెస్టు చేశామని పేర్కొన్నారు. వీరి నుంచి రూ.4,080 స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై తెలిపారు.

మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

బోధన్, నమస్తే తెలంగాణ : బోధన్ పట్టణంలో మున్నూరు కాపు సంఘం క్యాలెండర్‌ను మున్నూరు కాపు సంఘం సమన్వయకర్త శనివారం ఆవిష్కరించారు. పట్టణంలోని పీఆర్టీయూ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘాల సమన్వయకర్త ఉప్పు సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణకు సహకరించిన పలువురిని సన్మానించారు. ఇందులో భాగంగా బోధన్‌లోని ప్రముఖ వైద్యుడు కళ్యాన్ మన్సోహన్‌పాడే, హైటెక్ ఎలక్ట్రానిక్స్ యజమాని రవి, రుద్రూర్ సర్పంచి ఇందూర్ శేఖర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక వర్గాలకు న్యాయం చేసేందుకుగాను తన వంతు కృషి చేస్తున్నానని, ప్రజలు తనను ఆదరించాలని ఆయన కోరారు. తెలంగాణ సామాజిక పోరాట సమితి పేరుతో తెలంగాణాలోని సామాజిక ప్రజల న్యాయం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం మున్నూరు కాపు సంఘాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బీర్కూర్ శంకర్(బుజ్జి), గౌరవ అధ్యక్షుడు బండారు ముత్తయ్య, మాసూల్ శ్రీనివాస్, బొగ్గుల రవీందర్, ఎంఎల్. బాబు, బీర్కూర్ అజయ్, ఆలూర్ గంగాధర్, పెదకాపు సాయిలు, బీర్కూర్ సురేందర్, ఏశాల రవీందర్, గాదె సందీప్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కోటగిరి : రైతుల సంక్షేమమే టీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌పటేల్ అన్నారు. మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ ఏర్పాటు చేయగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల పాటు చేపట్టిన రెవెన్యూ భూ రికార్డుల ప్రక్షాళనతో రైతులకు ఎంతో మేలు చేకూరిందని అన్నారు. ఎక్లాస్‌పూర్‌లో పలువురు రైతులకు 1బీ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి సంజీవ్‌పటేల్, వీఆర్వో రేణుక, గ్రామ రైతులు పాల్గొన్నారు.



ఎక్లాస్‌పూర్‌లో రైతులకు 1బీ అందజేస్తున్న చైర్మన్

శ్రీనివాస్‌నగర్, సాలంపాడ్‌లో..

బోధన్ రూరల్ : బోధన్ మండలంలోని సాలంపాడ్, శ్రీనివాస్‌నగర్ గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలను శనివారం నిర్వహించారు. సాలంపాడ్‌లో గ్రామ సర్పంచి వరలక్ష్మి అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సాయిలు పంచాయతీకి సంబంధించిన ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. అనంతరం గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో..

ఎడపల్లి : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచి పుష్ప అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో మూడు నెలలుగా జరిగిన ఆర్థిక లావాదేవీలు, జమా, ఖర్చుల వివరాలను గ్రామస్తులకు వివరించారు. గ్రామసభలో ఉపసర్పంచి రాంరెడ్డి, గ్రామ కార్యదర్శి రాంరెడ్డి, ఎంపీటీసీ ప్రమీల వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం

కోటగిరి : మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు మండల నూతన కార్యవర్గాన్ని ఎనుకున్నట్లు నూతన కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు జె.రవికుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా సాయిలు, ఉపాధ్యక్షుడిగా రాజేందర్‌రావు, ఉప కార్యదర్శిగా బాల్‌రాజ్, కోశాధికారి రాజేందర్, సలహాదారులుగా సయ్యద్, రాములు, వెంకటగిరి, జాకీర్‌అలీ, కార్యవర్గ సభ్యులుగా హరికృష్ణ, మహేశ్ చందర్, సుమలత, సిద్దారాణి, జయమ్మ, అఖిలేను ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు రవికుమార్ తెలిపారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన సర్పంచి

ఎడపల్లి : బోధన్ సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతిని మండలంలోని జాన్కంపేట్ సర్పంచి దశరథ్ శనివారం కలిశారు. సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన ను వారి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

ఎడపల్లి : హిందూ సంస్కృతి, సంప్రదాయాలను ఆచరించి వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ హిందువుపై ఉందని గోషామహల్(హైదరాబాద్) ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. శనివారం ఆయన షిరిడి వెళ్తూ మండల కేంద్రంలోని శివాలయాన్ని దర్శించుకున్నారు. బీజేపీ నాయకులు సూర్యనారాయణ, హన్మాండ్లు, ముత్యం, శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ దవాఖాన వైద్యురాలికి సన్మానం

శక్కర్‌నగర్ : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానకు చెందిన వైద్యురాలు సారికను శనివారం అబ్దుల్ ఖాదర్ జిలానీ సొసైటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి, పుష్పగుచ్ఛం సన్మానించారు. సదరు సంఘం అధ్యక్షుడు సనావటేల్ మాట్లాడుతూ.. ప్రసవాల్లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మార్పు పథకం అమలు చేసేందుకు ఆమె చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, జిలానీ సొసైటీ ప్రతినిధులు ఉన్నారు.

ఆకట్టుకున్న జానపద నృత్య పోటీలు



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

నవీపేట : మండలంలోని జన్నేపల్లి ఎస్ఎస్ఆర్ స్కూల్లో శనివారం రాత్రి విద్యార్థులు నిర్వహించిన తెలంగాణ జానపద నృత్య పోటీలు చూపరులను ఆకట్టుకున్నాయి. జానపద నృత్య కళాకారులు సాయి లోహిత, ధూంధాం లక్ష్మణ్, తోట సతీశ్ అలరించిన జానపద నృత్య పోటీల్లో విద్యార్థులు తమదైన శైలిలో నృత్యాలు చేసి అలరించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ మారయ్యగౌడ్, కరస్పాండెంట్ హరితగౌడ్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాస్కర్, ఉపాధ్యాయులు సిబ్బంది, శ్రీనివాస్, మహేశ్, నవీపేట ఉపసర్పంచి తెడ్డు పోశెట్టి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

రెంజల్ : ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టు పక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని రెంజల్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి సూచించారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పారిశుధ్యంపై ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మరుగుదొడ్లను గడువులోగా నిర్మించుకొని ఓడీఎఫ్ మండలంగా ఎంపికయ్యేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ చిరడి దీప, మండల స్థాయి అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మదీక్షను విజయవంతం చేయాలి

రుద్రూర్ : ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ చేపడుతున్న ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ మండల అధ్యక్షుడు మోహన్, ప్రధాన కార్యదర్శి నవీన్ కోరారు. ఆదివారం గజ్వేల్‌లో చేపడుతున్న ధర్మదీక్షకు సీపీఎస్ ఉద్యోగులందరూ తరలి రావాలని కోరారు.

విద్యార్థులకు డిక్షనరీ ఎంతో ఉపయోగం

కోటగిరి : విద్యార్థులకు చదువుకునే సమయంలో డిక్షనరీ ఎంతో ఉపయోగపడుతుందని అడ్కాస్‌పల్లికి చెందిన గౌరైపాటి యోగనంద్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆయన డిక్షనరీ (నిఘంటువు)అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు యోగానంద్‌కు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉమానంద్, సాయిబాబా, ఎస్ఎంసీ చైర్మన్ శంకర్, విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, రమేశ్, పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాస్టర్లు

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : నిజామాబాద్ జిల్లా ఫౌల్ట్రీ ఫామ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మామిడిపల్లిలోని ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఫౌల్ట్రీఫామ్ యజమానులందరూ క్యాలెండర్‌ను ముద్రించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫౌల్ట్రీఫామ్స్ చైర్మన్ నోముల అశోక్, ఆర్మూర్ నియోజకవర్గ ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కలిగోట గంగాధర్, నాయకులు సంజయ్‌సింగ్‌బబ్లూ, ఖాందేశ్ శ్రీనివాస్, శోభన్, రవి, మహిపాల్, ప్రభుదాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

- చర్చిలకు రూ. కోటి మంజూరుపై హర్షం

ఆర్మూర్ నియోజకవర్గంలోని 49 చర్చిలకు కోటి నిధులను మంజూరు చేయడంపై పలువురు పాస్టర్లు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని పాస్టర్లు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచి మేడిదాల వెంకటరవిగౌడ్, పాస్టర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి శనివారం పలువురు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. తెలంగాణ జాగృతి జిల్లా కోకన్వీనర్ నూకల విజయ్‌కుమార్ తండ్రి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం పట్టణానికి చెందిన శంకర్‌క్లాత్ మర్చంత్ తులసీసేట్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు కశ్యప్ సంజయ్‌సింగ్‌బబ్లూ, యామాద్రి భాస్కర్, జో శ్రీనివాస్, కొట్టాల మోహన్, సొన్న చిన్నన్నర్సింలు తదితరులు ఉన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్ : మండలంలోని గొట్టుముక్కల సర్పంచి పుట్ట లక్ష్మి కుటుంబాన్ని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. సర్పంచి కూతురు వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాస్త ప్రభాకర్, యువ నాయకులు ఆకుల రజినీష్, పురుషోత్తం, కూరపాటి రమేశ్, బూరోల్ల అశోక్, గణపతినాయక్, చింతల మోహన్, గోపు రంజిత్, గున్నం గంగారం, మైమూద్, మచ్చనారాగౌడ్, సంపత్, ఎంపీటీసీలు హైమద్, అలె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీలో బ్యాటింగ్ చేసిన ఎమ్మెల్యే

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని మినీ స్టేడియంలో పదిరోజులుగా కొనసాగుతున్న ఎమ్మెల్యే కప్ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీని శనివారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సందర్శించారు. బ్యాటింగ్, బౌలింగ్ చేసిన ఎమ్మెల్యే క్రీడాకారులను ఉత్సాహపరిచారు. టోర్నీ జరుగుతున్న తీరును నిర్వాహకులు పండిత్‌ప్రేమ్‌ను అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల్, నిర్మల్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన 42 టీంలు టోర్నీలో పాల్గొన్నాయని పండిత్‌ప్రేమ్ తెలిపారు.

జీపీ రికార్డుల ఆడిట్ పూర్తి

నందిపేట్ : మండలంలోని గ్రామ పంచాయతీల రికార్డుల ఆడిట్ పూర్తయ్యిందని ఈవోపీఆర్డీ రవీశ్వర్ గౌడ్ తెలిపారు.

2016-17 ఆర్థిక సంవత్సరానికి గాను పంచాయతీల్లో జరిగిన లావాదేవీలు, పన్నుల వసూళ్లు, చెల్లింపులు, ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు, ఖర్చులు తదితర రికార్డులు, పన్నుల వసూళ్ల రశీదు బుక్కులు తదితర రికార్డుల ఆడిట్‌ను మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది నిర్వహించారు. మొత్తం 28 గ్రామ పంచాయతీలకు గాను గాదేపల్లి గ్రామం మినహా 27 గ్రామ పంచాయతీల ఆడిట్ పూర్తయ్యిందని, రికార్డులు సరిగాలేక గాదేపల్లి ఆడిట్ ఆగిందని, 15 రోజుల తరువాత ఆడిట్‌ను పూర్తి చేస్తామని ఈవోపీఆర్డీ వివరించారు.

ముగిసిన అయ్యప్ప నిత్యాన్నదానం

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని జంబి హనుమాన్ మందిర ఆవరణలో అయ్యప్ప సేవా సమితి నిర్వహణలో ఏబీ శ్రీనివాస్(చిన్నా) ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప నిత్యాన్నదానం భిక్ష శనివారం ముగిసింది. నవంబర్ 26న ప్రారంభమైన భిక్ష 42 రోజుల పాటు కొనసాగి శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి గురుస్వాములు గణపతిరావు జోషి, నగేశ్ శర్మ హాజరై పూజలు నిర్వహించారు. 42 రోజుల పాటు భిక్ష ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు పెంట జలందర్, జంబి హనుమాన్ మందిర కమిటీ చైర్మన్ సుంకరి రంగన్న, కౌన్సిలర్లు జీవీ నర్సింహారెడ్డి, ద్యాగ ఉదయ్, పోల మధుకర్, గురుస్వాములు జనార్దన్‌గౌడ్, మీసాల రాజేశ్వర్, శ్రీహరి, దాసరి సునీల్, రమణ, రాజుల శ్రీనివాస్, కౌటిక విజయ్, లక్ష్మణ్‌గౌడ్, ధన్‌పాల్ శివ, ధనుంజయ్, గోపి, నూతుల శ్రీనివాస్, సంతోష్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణానికి చెందిన పేద కన్నె స్వాములకు శబరివెళ్లేందుకు రవాణా చార్జీలను పప్పుల సుమన్, పిప్రి గంగారెడ్డి అందజేశారు.


పూజలు చేస్తున్న భక్తులు

గ్రామాభివృద్ధికి సహకరించాలి

ఆర్మూర్ రూరల్ : మండలంలోని గోవింద్‌పేట్ గ్రామంలో సర్పంచి ప్రభాకర్ అధ్యక్షతన శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గంగామోహన్ గ్రామ ఆదాయ, వ్యయాలను వివరించారు. అనంతరం గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను చర్చించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సమాధానం, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆశ వర్కర్లు, సాక్షర భారత్ కోఆర్డినేటర్లు, అంగన్‌వాడీ, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్ : మండలంలోని రామచంద్రాపల్లి, బొంకన్‌పల్లి, మాదాపూర్, డీకంపల్లి గ్రామాల్లో శనివారం సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కార్యదర్శులు ఆదాయ,వ్యయాలను చదివి వినిపించారు. అనంతరం ఈవోపీఆర్డీ సురేందర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పాల్గొని గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడాలన్నారు. సర్పంచులు గున్నంగ గంగారం,స్వర్ణ భూలక్ష్మి, తంబాకు నర్సయ్య, బోజన్న, కార్యదర్శులు రామకృష్ణ, సిద్దార్థ, కారోబార్లు పాల్గొన్నారు.

చింరాజ్‌పల్లిలో గ్రామసభ

నందిపేట్ : మండలంలోని చింరాజ్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచి రాజేండ్ల దివ్య అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గడిచిన మూడు నెలల్లో జీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన లావాదేవీలను చదివి వినిపించారు. ఆయా అభివృద్ధి పనులు, వాటి నిధులను వెల్లడించారు.


గోవింద్‌పేటలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి

ఢిల్లీ బృందం పర్యటన పూర్తి


వివరాలు సేకరిస్తున్న కేంద్ర బృంద సభ్యుడు

ఆర్మూర్ టౌన్ : పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందం సభ్యుల పర్యటన శనివారం పూర్తయ్యింది. ఢిల్లీ బృందం సభ్యులు వినయ్‌కుమార్, సోమ్‌నాథ్ నాయక్‌తో పాటు మరో ఇద్దరు మూడు రోజుల పాటు పట్టణంలో పర్యటించారు. వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలు, వినియోగాలు, పరిసరాల పరిశుభ్రత ఇతర 37 అంశాలను పరిశీలించారు. నలుగురు సభ్యులు వేర్వేరుగా పట్టణంలో పర్యటించి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడినట్లు తెలిసింది. అధికారుల నుంచి వివరాలు సేకరించి, ఫొటోలు తీసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి తమ పరిశీలన పూర్తి చేశారు. పర్యటనలో భాగంగా మార్కులు వేసి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించనున్నట్లు తెలిసింది.

నేడు ముగ్గుల పోటీలు

ఆర్మూర్ రూరల్ : మండలంలోని మామిడిపల్లి క్షత్రియ సమాజ్, యువజన సమాజ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సమాజ్ అధ్యక్షుడు సుదర్శన్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి హాజరవుతారన్నారు. మామిడిపల్లిలోని క్షత్రియ భవన ప్రాంగణంలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమాజ్, యువజన సమాజ్ సభ్యులు ప్రకాశ్, రాందాస్, నందకిశోర్, జెస్సు అనిల్, గుజరాతి ప్రకాశ్ పాల్గొన్నారు.

ఫ్లాట్‌ఫాంలకు దరఖాస్తు చేసుకోవాలి

నందిపేట్ : పంట పొలాల్లో ఫ్లాట్‌ఫాంల నిర్మాణాలకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో నాగవర్దన్ తెలిపారు. పండించిన ధాన్యంను ఎండబెట్టుకోవడానికి రైతులకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పంట పొలంలో ఫ్లాట్‌ఫాంలను ప్రభుత్వం ఉచితంగా నిర్మించి ఇస్తోందని, 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో సిమెంట్‌తో నిర్మించడం జరుగుతుందని, ఆసక్తి గల రైతులు పట్టా పాసుపుస్తకం జిరాక్సుతో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌కు దరఖాస్తులను అందజేయాలని ఎంపీడీవో సూచించారు.

పద్మశాలీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఆర్మూర్ టౌన్ : పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం పట్టణంలోని మార్కండేయ మందిర ఆవరణలో ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు కొక్కుల రమాకాంత్, ప్రధాన కార్యదర్శి ఘనపురం సంతోష్‌కుమార్, కోశాధికారి మ్యాకల అశోక్, కౌన్సిలర్ గుద్దేటి రమేశ్ ముఖ్య అతిథులుగా హాజరై సంఘ సభ్యులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 9న మార్కండేయ స్వామి మాలాధారణ 11 రోజుల దీక్ష వేసేందుకు పద్మశాలీలు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో తర్ప అధ్యక్షుడు నూకల నారాయణ, బండారి భూమేశ్వర్, బొట్ల జీవన్, మ్యాకల యశ్వంత్, అంకం దామోదర్, కొక్కుల సుధాకర్, చిట్ల యజ్ఞేశ్, గురుడు మురళి, ఆడెపు ప్రభాకర్, తాళ్ల హరిచరణ్, ఎం.అంజయ్య, జ్ఞానేశ్వర్, బండి శ్రీనివాస్, బడుగు శ్రీనివాస్, అంబటి నారాయణ పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పద్మశాలీ సంఘ సభ్యులు

బాల్కొండ

ntnews.com ntnizamabad.com

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

త్రీ ఆర్స్ అమలుపై రాష్ట్ర కమిటీ సభ్యుల పరిశీలన



బాల్కొండ కేజీబీవీలో రికార్డులు పరిశీలిస్తున్న బృందం సభ్యులు



వడ్యాట్ పాఠశాలలో..

బాల్కొండ : మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలలను శనివారం రాష్ట్ర అభ్యాసన మానిటరింగ్ పరిశీలకుడు వెంకటరమణారెడ్డి పరిశీలించారు. మొదట బాల్కొండ ఎంఈవో రాజేశ్వర్‌తో కలిసి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా త్రీ ఆర్స్‌పై విద్యార్థులను, ఉపాధ్యాయుల నుంచి పలు అంశాలపై సమాధానాలు రాబట్టారు. కేజీబీవీ పనితీరు బేషుగ్గా ఉందని విద్యార్థులు అన్ని అంశాల్లో నిపుణత సాధించారని కితాబునిచ్చారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ చైతన్యశాంతి,ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అక్కడి నుంచి మండలంలోని పలు పాఠశాలలను పరిశీలకులు, ఎంఈవోలు సందర్శించారు.

మోర్తాడ్‌లో..

మోర్తాడ్ : మండలంలోని వడ్యాట్, సుంకెట్ పాఠశాలల్లో తీఆర్స్ అమలు తీరును రాష్ట్ర మానిటరింగ్ కమిటీ సభ్యుడు అశోక్‌రెడ్డి పరిశీలించారు. రీడింగ్, రైటింగ్, రివిజనింగ్ అంశాలపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఎంఈవో రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయుడు పండరి, వెంకట్‌నారాయణ ఉన్నారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్ : మండలంలోని పడగల్ ప్రభుత్వ పాఠశాలను శనివారం రాష్ట్ర పరిశీలకుడు దామోదర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలకు విద్యార్థుల నుంచి సరైన సమాధానాలు రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా నోడల్ అధికారి లింగమూర్తి, ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, సీఆర్పీ సుమలత, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



పడగల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు

వందశాతం మరుగుదొడ్లు వినియోగించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో సంతోష్‌కుమార్

బాల్కొండ : మండలంలోని చిట్టాపూర్ గ్రామ పంచాయతీని శనివారం ఎంపీడీవో సంతోష్‌కుమార్ సందర్శించారు. గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లను వందశాతం వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. ఇంటింటికీ చెత్త సేకరణ, మొక్కలకు నీటి సంరక్షణ చర్యలను ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

మోర్తాడ్ : భీమా కోరేగావ్ విజయ్ దివస్ యాత్రలో దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సూర్యప్రకాశ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు మామిడిరాజేశ్వర్, మల్లూరి రాజారాం, పలిగిరి శంకర్, జాంబవ, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

మోర్తాడ్ : వడ్యాట్ గ్రామ పంచాయతీలో 30 సంవత్సరాలుగా స్వీపర్‌గా పని చేసిన గంగు అనే వృద్ధురాలు అనారోగ్యంతో శనివారం మృతి చెందడంతో పంచాయతీ తరఫున ఆమె అంత్యక్రియలకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీటిని సర్పంచి శనివారం ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. 30 ఏళ్లుగా గ్రామానికి అందించిన ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచి నర్సాగౌడ్, కార్యదర్శి తిరుపతిరెడ్డి, గందం మహిపాల్, మహేశ్, లింబాద్రి, కిషన్ పాల్గొన్నారు.

శ్మశాన వాటికను పరిశీలించిన ఎంపీపీ

వేల్పూర్ : మండలంలోని పడగల్ గ్రామంలోని శ్మశాన వాటికను శనివారం ఎంపీపీ పాలెపు రజిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పడగల్ గ్రామంలోని శ్మశాన వాటిక అభివృద్ధికి ప్రభుత్వం రూ.12లక్షలు నిధులు మంజూరు చేసిందన్నారు. మంజూరైన నిధులతో శ్మశాన వాటికలో ఎటువంటి పనులు నిర్వహించాలో సర్పంచితో చర్చించారు. పనులకు ఈ నెల 9న మిషన్ భగీరథ వైస్‌చైర్మన్,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారన్నారు. ఆమె వెంట ఎంపీడీవో రాజ్‌వీర్, సర్పంచి రాజేశ్వర్, ఉపాధి హామీ ఏపీవో ఇందిర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



శ్మశాన వాటికను పరిశీలిస్తున్న ఎంపీపీ

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



దూడకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : పాడి పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారిణి అనూష సూచించారు. మండలంలోని హాసాకొత్తూర్ పరిధిలోని మారుతినగర్‌లో శనివారం పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష గాలికుంటు వ్యాధిపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో పాడి పశువులు రైతు కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టిని ఇస్తాయని, అలాంటి పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి బక్కూరి గోపి, ఎంపీటీసీ తెడ్డు రాజన్న, వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



సమీక్షా సమావేశంలో పాల్గొన్న మహిళా సంఘం సభ్యులు

వేల్పూర్ : ఆయా గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం రఘురామ్ అన్నారు. మండలంలోని ఆక్లూర్‌లో గ్రామ సంఘం సభ్యులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని రాష్ట్ర ప్రభుత్వం స్త్రీనిధి రుణాలను అందిస్తోందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు రూ.27లక్షలు స్త్రీనిధి ద్వారా వివిధ సంఘాల సభ్యులకు రుణాలు అందించామన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ రవి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

ఏర్గట్ల : బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు సకాలంలో రుణాలు చెల్లించి మళ్లీ రుణాలు పొందేలా కృషి చేసుకోవాలని ఐకేపీ సీసీ సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం ఏర్గట్ల ఐకేపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన వీవోల నెలవారి సమావేశంలో ఆయన సంఘాల పొదుపులు, స్త్రీ నిధి డబ్బులు, బ్యాంకు రుణాలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పుష్ప, మమత, రాజ్‌కుమార్, వీవో పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న సర్పంచి కళావతి

భీమ్‌గల్ : మండల కేంద్రంలోని భవిత వికాసం పాఠశాలలో శనివారం బెజ్జోరా సర్పంచి మూడెడ్ల కళావతి, మాజీ సర్పంచి మూడెడ్ల ప్రకాశ్ దివ్యాంగ విద్యార్థులకు దుస్తులు, విద్యా సామగ్రిని అందించారు. మనుమరాలు పుట్టిన రోజు పురస్కరించుకొని విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బెజ్జోరా వార్డు సభ్యుడు బోజారెడ్డి, నాయకులు సాయన్న, నారాయణ, గంగనర్సయ్య, ఏపీఎం పద్మయ్య, వికలాంగుల సీసీ బుచ్చన్న, నరేశ్ జలందర్, కిషన్, వరలక్ష్మి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణ పరామర్శ

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : మండలంలోని కమ్మర్‌పల్లిలో పోతన్కర్ రామును శనివారం ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణ పరామర్శించారు. రాము కుమారుడు మణికంఠ ఇటీవల ఉప్లూర్‌లో ఆలయంలో చెట్టు విరిగి మీద పడడంతో మృతి చెందాడు. దీంతో బాలుడి తండ్రి రామును, కుటుంబసభ్యులను పరామర్శించారు. కమ్మర్‌పల్లికి చెందిన సింగిరెడ్డి రాజుబాయి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబసభ్యులు జలపతిరెడ్డి, ముత్యంరెడ్డిని పరామర్శించారు. టీడీపీ మండల అధ్యక్షుడు నవాతె రంజిత్ నాయకులు భూమారెడ్డి,లింబాద్రి, రమేశ్, కొమ్ముల రాజన్న, లక్ష్మీనర్సయ్య తదితరులు ఉన్నారు.

పన్నులు చెల్లించాలి

ఏర్గట్ల : మండల కేంద్రం ఏర్గట్లలో ఇంటి, నల్లా పన్నులు వసూలు చేస్తున్నట్లు సర్పంచి శివన్నోల్ల వైష్ణవి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో ఇంటి, నల్లా పన్నుల బకాయిలు రూ.29 లక్షల వరకు పేరుకుపోయాయని, గ్రామస్తులు బకాయిలు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి, కారోబార్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదవాలి

మద్నూర్ : విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో చదవాలని డీఐఈవో ఒడ్డెన్న అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కళాశాల ప్రహరీ కోసం కృషి చేస్తానని, త్వరలోనే రికార్డు అసిస్టెంట్‌ను నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హయగ్రీవ్, అధ్యాపకులు గంగాధర్, సంపత్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది నుంచి ఒకేషనల్ కోర్సులు..

బిచ్కుంద : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒకేషనల్ కోర్సులు, ఇంగ్లిష్ మీడియంలో ఇంటర్ తరగతులు నిర్వహించనున్నట్లు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల డీఈవో ఒడ్డెన్న తెలిపారు. బిచ్కుంద జూనియర్ కళాశాలను శనివారం ఆయన సందర్శించి లెక్చరర్లతో సమావేశమై ఒకేషనల్ కోర్సుల ఏర్పాటు, ఇంటర్‌లో ఇంగ్లిష్ మీడియం అన్న అంశంపై చర్చించారు. ఉమ్మడి జిల్లాలో 31 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు గాను 13 కళాశాలల్లో ఒకేషనల్ కోర్సులు కొనసాగుతున్నాయని, 31 కళాశాలలకు గాను 20 కళాశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధన కొనసాగుతుందని తెలిపారు. ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఇప్పటినుంచే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ప్రిన్సిపాల్ రవికుమార్‌ను ఆదేశించారు.


మాట్లాడుతున్న డీఐఈవో ఒడ్డెన్న

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

What are the merits of road transport?





K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256

INTER SPECIAL
Sr. COMMERCE

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.
5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions To Donations To Legacies To Entrance Fee To Life membership fee To Sports income To Sundries To Sale of old newspapers	15000 50000 10000 5000 3000 17000 5000 500	By Land By Building By Furniture By Sports material By Sports expenditure By General expenses and maintenance By Balance c/d	10000 40000 10000 5000 6000 4000 28000
	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses To Sports expenditure To Ground expenses and maintenance To Sports material depreciation 5000X10/100 To Surplus	1000 6000 4000 500 63500	By Subscriptions (15000+5000) By Donations 50% To Legacies 50% To Life membership fee50% To Entrance fee 50% By Sports income By Sundries	20000 25000 5000 1500 2500 17000 5000 500
	76500	By Sale of old newspapers	76500

- **What are the merits and demerits of road transport?**
  This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions To Entertainment receipts To Sale of old furniture (Book value : 200) To Donations	4000 2080 120 3000	By Salaries By Entertainment expenses By General expenses By Investments By Printing By Furniture By Balance c/d	3000 1600 600 2000 1400 600 600
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500) To Entertainment expenses To General expenses To printing To DEP on furniture (600X10/100) To loss of old furniture sold(200-120)	3500 1600 600 1400 60 80	By Subscriptions (4000+1000) By Entertainment receipts By Deficit	5000 2080 160
	7240		7240

అవనిపై హరివిల్లు

- నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ విశేష స్పందన..
- రంగులమయమైన కలెక్టరేట్ గ్రౌండ్







ద్వితీయ బహుమతి పొందిన తన ముగ్గుతో అరుణ





తృతీయ బహుమతి దక్కించుకున్న తన ముగ్గు వద్ద చందన



ముగ్గులను తిలకిస్తున్న అతిథులు



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు



బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొన్న పోటీదారులు, మహిళలు

నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ:

నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను చూస్తే అప్పుడే సంక్రాంతి వచ్చిందా.. అన్న భావన కలుగుతోందని నగర మేయర్ ఆకుల సుజాత అన్నారు. నగరంలోని కలెక్టరేట్ మైదానంలో శనివారం నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు మేయర్ సుజాత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ.. హరివిల్లును నేలపై దిగివచ్చిన చందంగా ముగ్గులు వేసిన మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు, యువతులు వేసిన ముగ్గులు దేనికదే సాటిగా నిలిచాయన్నారు. జడ్పీ వైస్ చైర్‌పర్సన్ గడ్డం సుమనారెడ్డి మాట్లాడుతూ.. నమస్తే తెలంగాణ పోటీలు నిర్వహిస్తూ సంస్కృతి పరిరక్షణకు పాటుపడడం అభినందనీమన్నారు. పోటీల్లో గెలుపోటములు సహజమని, అనుభవాలు విజేతగా నిలుపుతాయన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి సంధ్యారాణి మాట్లాడుతూ.. ముగ్గుల పోటీలో విజేతలను నిర్ణయించడం కష్టమైన పనేనన్నారు. జిల్లా దవాఖాన డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ.. పోటీలు నిర్వహించి మహిళల్లో ముగ్గులపై ఆసక్తి పెంపొందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆర్గనైజర్ బంగారు నవనీత, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు నాయక్‌వాడి అపర్ణ, నగర విభాగం అధ్యక్షురాలు సులోచన, కార్పొరేటర్లు విశాలినీరెడ్డి, చాంగుబాయి, సిర్ప సువర్ణ, కో-ఆప్షన్ సభ్యురాలు పద్మ, టీఆర్ఎస్‌కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, టీఆర్ఎస్ మహిళా విభాగం నగర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నేరళ్ల అరుణ, రెండో డివిజన్ అధ్యక్షురాలు మంజుల, నమస్తే తెలంగాణ నిజామాబాద్ బ్రాంచి మేనేజర్ గడ్డి ధర్మరాజు, బ్యూరో ఇన్‌చార్జి దండుగుల శ్రీనివాస్, మేనేజర్ (అడ్వర్టయిజ్‌మెంట్) ఎడ్ల వెంకటేశ్, నిజామాబాద్ డెస్క్ ఇన్‌చార్జి యనిగండ్ల అశోక్, ప్రొడక్షన్ ఇన్‌చార్జి రమేశ్, సబ్ ఎడిటర్లు గట్టడి శ్రీనివాస్, తలారి మహేశ్ యాదవ్, ఆర్సీ ఇన్‌చార్జిలు అంతడ్పుల రామకృష్ణ, సాగిరాజు బలరామరాజు, ఇట్టెడి మోహన్‌రెడ్డి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్ రవీందర్ నాయక్, రిపోర్టర్లు భీమప్ప, మధుసూదన్, జయపాల్, గూడెం రాజేందర్, జాగిరపు పురుషోత్తంరెడ్డి, నర్సింహారెడ్డి, అడ్వర్టయిజ్‌మెంట్ ప్రతినిధులు రమేశ్ గౌడ్, నామాల శ్రీనివాస్, రాజేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.



ముగ్గు వద్ద సెల్ఫీ దిగుతున్న యువతులు

ముగ్గులను తిలకించిన అర్బన్ ఎమ్మెల్యే...

నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలను అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తిలకించారు. ముగ్గులు బాగున్నాయని ప్రశంసించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ ఆకుల సుజాత, టీఆర్ఎస్ నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్, జెండా బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ డీజీ గోవింద్, సత్యప్రకాశ్, బాసర ఆలయ ధర్మకర్త రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

విజేతలు వీరే...

ఈ ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 170 మంది మహిళలు రంగవల్లులను తీర్చిదిద్దారు. ప్రథమ బహుమతి (రూ.5000)ని బోధన్ పట్టణంలోని సరస్వతీనగర్‌కు చెందిన మేఘ దక్కించుకోగా, ద్వితీయ బహుమతి (రూ.3,000)ని జిల్లాకేంద్రంలోని సీతారాం నగర్ కాలనీకి చెందిన అరుణ గెలుచుకున్నారు. తృతీయ బహుమతి (రూ.2000) ఆర్మూరు పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో ఉన్న మంథని బ్లాక్‌కు చెందిన చందనను వరించింది. జిల్లా గిరిజన సంక్షేమాధికారిణి సంధ్యారాణి, ప్రభుత్వ వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారిణి టేక్మల్ విజయలక్ష్మి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. పోటీదారులందరికీ హాట్‌బాక్స్‌లను బహూకరించారు.



పేర్లు నమోదు చేయించుకుంటున్న పోటీదారులు



విజేతలతో 'నమస్తే తెలంగాణ' ఫ్యామిలీ





ప్రథమ విజేత మేఘకు బహుమతి ప్రదానం చేస్తున్న అతిథులు



అతిథుల నుంచి బహుమతి అందుకుంటున్న ద్వితీయ విజేత అరుణ



తృతీయ విజేత చందనకు అతిథుల బహుమతి ప్రదానం







సరదాగా కాసేపు... కబడ్డీ ఆట






ద్వితీయ బహుమతి పొందిన తన ముగ్గుతో అరుణ




తృతీయ బహుమతి దక్కించుకున్న తన ముగ్గు వద్ద చందన



అవనిపై హరివిల్లు





ప్రథమ విజేత మేఘకు బహుమతి ప్రదానం చేస్తున్న అతిథులు



అతిథుల నుంచి బహుమతి అందుకుంటున్న ద్వితీయ విజేత అరుణ

- నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ విశేష స్పందన..
- రంగులమయమైన కలెక్టరేట్ గ్రౌండ్



ముగ్గులను తిలకిస్తున్న అతిథులు



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు



బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొన్న పోటీదారులు, మహిళలు

నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ:

నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను చూస్తే అప్పుడే సంక్రాంతి వచ్చిందా.. అన్న భావన కలుగుతోందని నగర మేయర్ ఆకుల సుజాత అన్నారు. నగరంలోని కలెక్టరేట్ మైదానంలో శనివారం నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు మేయర్ సుజాత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ.. హరివిల్లును నేలపై దిగివచ్చిన చందంగా ముగ్గులు వేసిన మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు, యువతులు వేసిన ముగ్గులు దేనికదే సాటిగా నిలిచాయన్నారు. జడ్పీ వైస్ చైర్‌పర్సన్ గడ్డం సుమనారెడ్డి మాట్లాడుతూ.. నమస్తే తెలంగాణ పోటీలు నిర్వహిస్తూ సంస్కృతి పరిరక్షణకు పాటుపడడం అభినందనీమన్నారు. పోటీల్లో గెలుపోటములు సహజమని, అనుభవాలు విజేతగా నిలుపుతాయన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి సంధ్యారాణి మాట్లాడుతూ.. ముగ్గుల పోటీలో విజేతలను నిర్ణయించడం కష్టమైన పనేనన్నారు. జిల్లా దవాఖాన డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ.. పోటీలు నిర్వహించి మహిళల్లో ముగ్గులపై ఆసక్తి పెంపొందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆర్గనైజర్ బంగారు నవనీత, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు నాయక్‌వాడి అపర్ణ, నగర విభాగం అధ్యక్షురాలు సులోచన, కార్పొరేటర్లు విశాలినీరెడ్డి, చాంగుబాయి, సిర్ప సువర్ణ, కో-ఆప్షన్ సభ్యురాలు పద్మ, టీఆర్ఎస్‌కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, టీఆర్ఎస్ మహిళా విభాగం నగర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నేరళ్ల అరుణ, రెండో డివిజన్ అధ్యక్షురాలు మంజుల, నమస్తే తెలంగాణ నిజామాబాద్ బ్రాంచి మేనేజర్ గడ్డి ధర్మరాజు, బ్యూరో ఇన్‌చార్జి దండుగుల శ్రీనివాస్, మేనేజర్ (అడ్వర్టయిజ్‌మెంట్) ఎడ్ల వెంకటేశ్, నిజామాబాద్ డెస్క్ ఇన్‌చార్జి యనిగండ్ల అశోక్, ప్రొడక్షన్ ఇన్‌చార్జి రమేశ్, సబ్ ఎడిటర్లు గట్టడి శ్రీనివాస్, తలారి మహేశ్ యాదవ్, ఆర్సీ ఇన్‌చార్జిలు అంతడ్పుల రామకృష్ణ, సాగిరాజు బలరామరాజు, ఇట్టెడి మోహన్‌రెడ్డి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్ రవీందర్ నాయక్, రిపోర్టర్లు భీమప్ప, మధుసూదన్, జయపాల్, గూడెం రాజేందర్, జాగిరపు పురుషోత్తంరెడ్డి, నర్సింహారెడ్డి, అడ్వర్టయిజ్‌మెంట్ ప్రతినిధులు రమేశ్ గౌడ్, నామాల శ్రీనివాస్, రాజేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.



ముగ్గు వద్ద సెల్ఫీ దిగుతున్న యువతులు

ముగ్గులను తిలకించిన అర్బన్ ఎమ్మెల్యే...

నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలను అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తిలకించారు. ముగ్గులు బాగున్నాయని ప్రశంసించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ ఆకుల సుజాత, టీఆర్ఎస్ నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్, జెండా బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ డీజీ గోవింద్, సత్యప్రకాశ్, బాసర ఆలయ ధర్మకర్త రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

విజేతలు వీరే...

ఈ ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 170 మంది మహిళలు రంగవల్లులను తీర్చిదిద్దారు. ప్రథమ బహుమతి (రూ.5000)ని బోధన్ పట్టణంలోని సరస్వతీనగర్‌కు చెందిన మేఘ దక్కించుకోగా, ద్వితీయ బహుమతి (రూ.3,000)ని జిల్లాకేంద్రంలోని సీతారాం నగర్ కాలనీకి చెందిన అరుణ గెలుచుకున్నారు. తృతీయ బహుమతి (రూ.2000) ఆర్మూరు పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో ఉన్న మంథని బ్లాక్‌కు చెందిన చందనను వరించింది. జిల్లా గిరిజన సంక్షేమాధికారిణి సంధ్యారాణి, ప్రభుత్వ వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారిణి టేక్మల్ విజయలక్ష్మి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. పోటీదారులందరికీ హాట్‌బాక్స్‌లను బహూకరించారు.



తృతీయ విజేత చందనకు అతిథుల బహుమతి ప్రదానం







పేర్లు నమోదు చేయించుకుంటున్న పోటీదారులు



విజేతలతో 'నమస్తే తెలంగాణ' ఫ్యామిలీ



సరదాగా కాసేపు... కబడ్డీ ఆట



49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్‌ఎన్‌ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్‌ఎన్‌ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే


వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్

1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్ ?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రామ్‌పాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్‌ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్ట లక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధుకోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి ?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెటీవో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు ?
1) జాన్ ఎఫ్ కెన్నడి ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్రప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్రప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

ఇందూరు సిటీ

ntnews.com ntnizamabad.com

విశ్వవికాస్‌లో ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ: నగరంలోని విశ్వవికాస్ పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుష్మిత మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రాదాయల విశిష్టతలను తెలుపడానికి తెలుగు పండుగలు దోహద పడతాయని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అప్పారావు, డైరెక్టర్ రాంమోహన్ రావు ఉన్నారు.

రేపు పర్యటించనున్న ఓడీఎఫ్ బృందాలు

నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ: ఓడీఎఫ్ కేంద్ర బృందం సభ్యులు సోమవారం పలు కాలనీల్లో పర్యటించనున్నారని మున్సిపల్ ఎస్ఈ బాలముని తెలిపారు. ఉస్మానియపూర, చంద్రశేఖర్ కాలనీ, బస్టాండ్, రైల్వేస్టేషన్, గంజ్‌మార్కెట్ ఏరియాల్లో పర్యటిస్తారన్నారు. అధికారులు ఆయా కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

కలెక్టర్‌ను కలిసిన కలెక్టరేట్ ఏఎస్సై బృందం



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు సిబ్బంది

వినాయక్‌నగర్: నూతనంగా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. రామ్మోహన్‌రావును కలెక్టరేట్ ఏఎస్సై విఠల్ బృందం కలెక్టర్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమీల, హరిత, సరిత, రేణ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన బీజేపీ నాయకులు

కలెక్టర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్‌రావును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని సౌకర్యాలు కల్పిస్తాం



విద్యార్థులతో వాసవి క్లబ్ సీనియ్‌యర్ సిటిజన్లు

నిజామాబాద్ స్పోర్ట్స్: నగరంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్లు దత్తత తీసుకున్నారు. క్లబ్ అధ్యక్షుడు తాటి వీరేశం అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన వి. సుదర్శన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌కు దత్తత పత్రాన్ని అందజేశారు. పాఠశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ముక్కా దేవేందర్ గుప్తా, వి. శ్రీనివాస్, అనసూయ, రవీందర్, ధన్‌పాల్ లక్ష్మీనర్సింలు, సత్తయ్య, నర్సింలు, నరేందర్, భూమయ్య, మనోహర్, గంగాధర్, బాలేశం, సభ్యులు సద్గుణ, సాధన, విజయలక్ష్మి, లత, శశికళ పాల్గొన్నారు.

‘కల్యాణ లక్ష్మి’తో పేదింటి పెళ్లికి ఆసరా





లబ్ధిదారులకు చెక్కు, దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా, బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: కల్యాణలక్ష్మి పథకం కింద పేదింట్లలో యువతుల పెళ్లిలకు ప్రభుత్వం అందిస్తున్న రూ.75,111 నగదు ఆసరాగా మారిందని ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. మన ఎమ్మెల్యే మన ఇంటికి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అర్సపల్లిలో శనివారం పర్యటించారు. లబ్ధిదారులకు చెక్కులు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎమ్మెల్యే వెంట ఫ్లోర్‌లీడర్ మురళీ, కార్పొరేటర్ ఖుద్దూస్, నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నగరంలోని 39వ డివిజన్ అర్సపల్లిలో టీఆర్ఎస్ కార్యకర్త మెట్టల భూపతి గుండెనొప్పితో ఇటీవల మరణించడంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా శనివారం పరామర్శించి ఓదార్చారు. మృతుడి భూపతి పిల్లలకు విద్యను చెప్పిస్తానని, కుటుంబాన్ని ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఫ్లోర్‌లీడర్ ఎనుగందుల మురళీ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్, మట్టెల శేఖర్ ఉన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ





నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ: నిజామాబాద్ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం నూతన డైరీని కలెక్టర్ ఎం. రాంమ్మోహన్ రావు శనివారం ఆవిష్కరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎంఆర్ రావుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాయరెడ్డి, గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, రమేశ్‌రెడ్డి, గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధి గంగయ్య, సభ్యులు పాల్గొన్నారు.

పీఎంటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

ఉమ్మడి జిల్లా ప్రొగ్రెసివ్ మాడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేశ్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, బీసీ టీచర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్, పీఎంటీఏ జిల్లా అధ్యక్షుడు పెందోటి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్, శంకర్, శ్రీహరి, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి రఘు, రాఘవేందర్, శ్రీనివాస్, లక్ష్మీకాంత్, సంతోష్ కుమార్, శ్రీకాంత్, గంగరాజ్, నితిన్, శ్రీనివాస్, సాయికృష్ణ, రమేశ్, జితేందర్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో

వినాయక్‌నగర్: నగరంలోని వినాయక్‌నగర్ కాలనీలో శివ సాయిబాబా ఆలయంలో ప్రముఖ జ్యోతిష్యుడు శశికాంత్ జోషి రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అజయ్ సంగ్వాయ్, ధన్వంతరి ఫౌండేషన్ ఆర్గనైజర్ యుగేందర్, రాజ్‌కుమార్ సుబేదార్, బుస్సా ఆంజనేయులు, చంద్రశేఖర శర్మ పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జికి స్వాగతం పలికిన న్యాయవాదులు

నిజామాబాద్ లీగల్: జిల్లా కోర్టు ప్రాంగణంలోని కాన్ఫరెన్సు హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వచ్చిన హైకోర్టు జడ్జి ఉమాదేవికి న్యాయవాదులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్జి ఉమాదేవి జిల్లా జ్యుడీషియల్ అధికారులకు క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌పై నిర్వహించిన వర్క్‌షాపును శనివారం ప్రారంభించారు. నేరాలలో అభియోగపత్రాల దాఖలు, విచారణ పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి సుజన, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ధర్పల్లి రాజేశ్వర్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాదన్నగారి మధుసూదన్‌రావు, ప్రభుత్వ న్యాయవాది కిరణ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణ అర్చక సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

వినాయక్‌నగర్: నగరంలోని గీతాభవన్‌లో తెలంగాణ అర్చక సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జోషి మోహన్ శర్మ, ఉపాధ్యక్షుడిగా వీవీ కృష్ణమాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా సురేశ్ శర్మ, గురులింగం, శివయ్య, కోశాధికారిగా సాహసం రంజిత్‌కుమార్ శర్మ, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా భోజన్నగారి సంతోష్ శర్మ, ఉపాధ్యక్షుడిగా ఐలాపురం నర్సింహాచార్యులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

విద్యార్థులకు ప్రథమ చికిత్స కిట్ల పంపిణీ



విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను పంపిణీ చేస్తున్న దేవేందర్

వినాయక్‌నగర్: నగరంలోని పూలాంగ్, పోలీస్‌లైన్, ముబారక్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాధాకృష్ణ సమితి అధ్యక్షుడు బొడ్డుల దేవేందర్ ఫస్ట్ ఎయిడ్ బాక్సులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పొన్న శంకర్, చందు, సత్యం, వెంకటేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్యారమ్స్‌లో ఫైనల్‌కు చేరిన జాన్‌సన్

నిజామాబాద్ స్పోర్ట్స్: హోండా మోటార్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్యారమ్స్‌లో జిల్లాకు చెందిన బండారి జాన్‌సన్ ఫైనల్‌కు చేరారు. రాష్ట్రంలోని వివిధ హోండా షోరూంలో పని చేస్తున్న ఉద్యోగులకు హైదరాబాద్‌లోని బాదాపూర్‌లో గల హైటెక్ సిటీలో నిర్వహించిన ఈ టోర్నీలో నడిపల్లి షోరూంలో ఆటో టెర్రస్ మేనేజర్‌గా పని చేస్తున్న జాన్‌సన్ వరుసగా నలుగురిని ఓడించి ఫైనల్‌కు చేరుకున్నారు. ఆదివారం నిర్వహించే ఫైనల్ మ్యాచ్‌లో మాదాపూర్‌కు చెందిన ఖమరుద్దీన్‌తో తలపడనున్నారు. ఈ మ్యాచ్‌లు సీఈవో రాకేశ్ సాన్, సాయినాథ్ సాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

నిజామాబాద్ స్పోర్ట్స్: దివంగత మాజీ కార్పొరేటర్ కె. చంద్రశేఖర్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నీని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్య నారాయణ శనివారం ప్రారంభించారు. నగరంలోని జీజీ కాలేజ్ మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి టోర్నీని ప్రారంభించారు. కార్యక్రమంలో కేసీకే యూత్ సభ్యులు రాజు, దీపక్, నరేశ్, రాంప్రసాద్, గంగాధర్, లక్ష్మీనారాయణ, గణేశ్, రవి, కాశ గౌడ్, విష్ణు, కుమార్, అమంద్ విజయ్ కృష్ణ, పబ్బ సాయి ప్రసాద్, అఖిల్, నరేశ్ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

ఎల్లమ్మగుట్ట: అల్లోల మీనల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు స్నేహ సొసైటీలోని వికలాంగ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, రాజేశ్వరీ, మీనల్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

- PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
- INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
- INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
- PVR పివిఆర్ - బంజారాహిల్స్
- PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
- PVR పివిఆర్ -పంజాగుట్ట
- PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
- Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
- ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
- ASIAN RADHIKA రాధిక - కాప్రా
- ASIAN M CUBE - అత్తాపూర్
- ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
- ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
- MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
- తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
- Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
- TIVOLI EXTREME టివోలి - సికింద్రాబాద్

- తారకరామ - కాచిగూడ
- పద్మావతి - కాచిగూడ
- రామకృష్ణ - అబిడ్స్
- మంజు - సికింద్రాబాద్
- అంజలి - సికింద్రాబాద్
- భ్రమరాంబ - కూకట్‌పల్లి
- మల్లిఖార్జున - కూకట్‌పల్లి
- శివపార్వతి - కూకట్‌పల్లి
- అర్జున్ - కూకట్‌పల్లి
- విశ్వనాథ్ - కూకట్‌పల్లి
- రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
- వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
- మెగా - దిల్‌సుఖ్‌నగర్
- కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
- శ్రీరాములు 70 - మూసాపేట్
- రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
- శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
- శారద - కాప్రా
- SVR'S శివశక్తి - కాప్రా
- భుజంగ - జీడిమెట్ల
- రంగ - జీడిమెట్ల

- శ్రీసాయిరాజ - ముషీరాబాద్
- గోకుల్ - ఎర్రగడ్డ
- నాగేంద్ర - కర్మన్‌ఘాట్
- శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
- ఇంద్ర - కర్మన్‌ఘాట్
- జ్యోతి - ఆర్.సి.పురం
- శ్రీలత - ఆర్.సి.పురం
- శ్రీదేవి - ఆర్.సి.పురం
- శ్రీకృష్ణ - ఉప్పల్
- శ్రీనివాస - ఉప్పల్
- రాజ్యలక్ష్మి - ఉప్పల్
- లక్ష్మీకళామందిర్ - అల్వాల్
- నర్తకి - అల్వాల్
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
- సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
- శ్రీరమణ 35 - అంబర్‌పేట్
- శ్రీరమణ 70 - అంబర్‌పేట్
- సుష్మ - వనస్థలిపురం
- సంపూర్ణ - వనస్థలిపురం
- విష్ణు - వనస్థలిపురం

- రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
- వైజయంతి - నాచారం
- సాయిరంగ - మియాపూర్
- అంబ - మెహదీపట్నం
- అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
- విజేత - బోరబండ
- సత్యం - అమీర్‌పేట్
- BR హైటెక్ - మాదాపూర్
- సూపర్ - బాలాపూర్
- ఆరాధన - తార్నాక
- విమల్ - బాలానగర్
- కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
- యాకుత్ మహల్ - యాకుత్‌పుర
- విజయలక్ష్మి - మహేశ్వరం
- SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
- రుక్మిణి - పటాన్‌చెరు
- వెంకట్రామ - కాచిగూడ
- శ్రీరామ - బహదూర్‌పుర

- గెలాక్సీ - టోలిచౌకి
- యాదగిరి - సంతోష్‌నగర్
- ప్రియా - మల్లేపల్లి
- శ్రీదేవి - చిలకలగూడ
- శ్రీప్రేమ - తుక్కుగూడ
- కృష్ణ సినిమా - నాగారం
- స్వప్న 70 - కాటేదాన్
- స్వప్న 35 - కాటేదాన్
- సంతోష్ - ఇబ్రహీంపట్నం
- జగదాంబ - ఘట్‌కేసర్
- జ్యోతి - ఐడిఎ బొల్లారం
- కృష్ణ సినిమా - అలియాబాద్
- సెలక్ట్ - మచ్చబొల్లారం
- వెంకటసాయి - కీసర
- లక్ష్మి - శంషాబాద్
- గణేష్ - శంషాబాద్
- వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

21న సామూహిక అక్షరాభ్యాసం

మోపాల్ : మండలంలోని బోర్గాం (పి) గ్రామ శివారులో ఉన్న లక్ష్మీగణపతి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ప్రధాన పూజారి అరుణ్‌కుమార్ శర్మ తెలిపారు. గణపతి హోమం పూజ అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం ఉంటుందని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కరపత్రాలను ఆవిష్కరించారు.

గ్రంథాలయాన్ని నిర్మించాలి

మోపాల్ : మండలం బోర్గాం (పి) గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగృతి పీఆర్వో దండు శ్రీకాంత్ జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. మండలంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నారని అన్నారు. విద్యార్థులకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తే వారికి మేలు జరుగుతుందని సర్పంచి, అధికారులకు వినతిపత్రం అందజేశారు.

సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

ఇందల్వాయి: మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై రాజశేఖర్ అన్నారు. మండలంలోని నల్లవెల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీతో సమావేశం శనివారం ఏర్పాటు చేసి వారికి సీసీ కెమెరాల ఉపమోగంపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులోకి వస్తాయన్నారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల్లో నిందితులను గుర్తించేందుకు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మురళీ, సాయారెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

ఆర్థిక శాస్త్ర విభాగంలో మరో డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్ గ్రహీత దేవ శ్రీనివాస్‌కు సన్మానం

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర విభాగంలో డాక్టర్ కొండ రవీందర్ రెడ్డి మార్గనిర్దేశంలో మరో డాక్టరేట్ ప్రదానం చేయబడింది. ప్రధాన మంత్రి ఉద్యోగ కల్పన పథకం అమలు అనే అంశంపై దేవ శ్రీనివాస్ పరిశోధన చేసినందుకు గాను శనివారం ఆర్ట్స్ కళాశాలలోని సమావేశ మందిరంలో బహిరంగ మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు ఎక్స్‌టర్నల్ ఎక్జామినేషన్‌గా కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్ర విభాగం నుంచి ప్రొఫెసర్ మనూజదేవి విచ్చేసి పరిశోధన అంశానికి సంబంధించిన వివిధ అంశాలను పరిశోధకుడిని అడిగారు. ప్రధాన మంత్రి ఉద్యోగ కల్పన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న నిరుద్యోగులు ఏ విధంగా ఉద్యోగాన్ని సాధించాలో తగు విధమైన అవగాహన కల్పించే దిశగా పరిశోధకుడు తన పరిశోధనలో సూచనలు చేశారు. డాక్టరేట్ పొందిన దేవ శ్రీనివాస్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రగతి డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను వైస్ ఛాన్సలర్ పి.సాంబయ్య, రిజిస్ట్రార్ కె.శివశంకర్‌లతతో పాటు పరీక్షల నియంత్రణ అధికారి ఎం.యాదగిరి, డాక్టర్ జాన్సన్, డాక్టర్ స్వప్న, వెంకటేశ్వర్లు, సంపత్, శ్రీనివాస్, దత్తహరి తదితరులు అభినందించారు.

సాంకేతిక రంగ అభివృద్ధిలో రసాయనిక శాస్త్రం కీలకం



మాట్లాడుతున్న ప్రొఫెసర్ జొన్నలగడ్డ శ్రీకాంత్

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: ప్రపంచ శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధిలో రసాయనిక శాస్త్ర రంగ పరిశోధనలు కీలకంగా నిలుస్తాయని యూనివర్సిటీ ఆఫ్ క్యాజువల్ నాటల్ సైంటిస్ట్ ప్రొఫెసర్ జొన్నలగడ్డ శ్రీకాంత్ అన్నారు. శనివారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగంలో రసాయన శాస్త్ర పరిశోధనలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రసాయన శాస్త్రం అభ్యాసం చేసిన విద్యార్థులకు పరిశోధన రంగంలో ఉద్యోగ రంగంలో అత్యున్నత అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రసాయన శాస్త్ర పరిశోధకులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. రసాయన శాస్త్ర పరిశోధనలు చేయడానికి గ్రామీణ వాతావారణం అనుకూలంగా ఉంటుందని అన్నారు. రసాయన శాస్త్ర పరిశోధనలకు అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు తెలంగాణ విశ్వవిద్యాలయ పరిసర ప్రదేశాలు ఉన్నాయని ఇక్కడ పరిశోధకులు మిశ్రమ పరిశోధనలను వెలువరించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒరియంటేషన్ ప్రోగ్రాం విభాగ అధిపతి డాక్టర్ వాసం చంద్రశేఖర్, డాక్టర్ శిరీష, సహాయ ఆచార్యులు డాక్టర్ సత్యనారాయణ, అకాడమిక్ కన్సల్టేషన్ పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒకే జెండా.. ఒక్కటే ఎజెండా



ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న డొంకేశ్వర్ గ్రామస్తులు



అడవి మామిడిపల్లిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నందిపేట్ రూరల్: మండలంలోని డొంకేశ్వర్ గ్రామంలో సర్వ సమాజ్ కమిటీ సభ్యులు, అన్ని కులాలకు చెందిన పెద్దలు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ గ్రామంలో ఒకే జెండా.. ఒక్కటే ఎజెండా అని, తమ గ్రామస్తులందరం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో గుబాబీ జెండా పట్టుకుని అభివృద్ధే ఎజెండాగా పని చేస్తామని ప్రకటించారు. తమ గ్రామంలో ఇటీవల మన ఊరు-మన ఎంపీ కార్యక్రమం నిర్వహించి తమ గ్రామాభివృద్ధికి నాంది పలుకుతూ భారీగా నిధులు మంజూరు చేసిన ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

డొంకేశ్వర్ గ్రామానికి భారీగా నిధుల మంజూరు

తమ గ్రామానికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసినట్లు డొంకేశ్వర్ గ్రామస్తులు తెలిపారు. ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తమ గ్రామంలో ఇటీవల మన ఊరు-మన ఎంపీ కార్యక్రమంలో భారీగా నిధులు కేటాయించారని తెలిపారు. భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు ఎంపీ, ఎమ్మెల్యేలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులందరం టీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచి గుద్దేటి హరిదాస్, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోక భోజారెడ్డి, జాగృతి మండలాధ్యక్షుడు పొగరి సంజీవ్, యాదవ సంఘం ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షుడు బాబురావ్, మిట్టాపల్లి మల్లారెడ్డి, నాయకులు కుంట రాములు, సుంకరి నాగరాజ్, బార్ల పెద్ద సాయిరెడ్డి, భరత్‌రెడ్డి, ఇతర నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ గ్రామంగా డొంకేశ్వర్

మామిడిపల్లిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం...

మాక్లూర్: మండలంలోని అడవి మామిడిపల్లికి చెందిన టీఆర్ఎస్ నాయకులు, వీడీసీ సభ్యులు శనివారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పీఏసీసీఎస్ డైరెక్టర్ గణపతి నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఎన్నికల వేళ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. గుత్ప లిఫ్ట్ విస్తరణలో భాగంగా తమ గ్రామానికి సాగు నీరందేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా సీఎం, ఎంపీ కవిత ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి గ్రామస్తుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్ష, కార్యదర్శులు భూషణం, కోమాకుల సుదర్శన్, సర్పంచి సంతోష్, టీఆర్ఎస్ నాయకులు రాజు, పుణ్యరాజ్, గంగాధర్, ఉప సర్పంచి కర్రెన్న తదితరులు పాల్గొన్నారు.

పాల నాణ్యతపై దృష్టి సారించాలి

నవీపేట: పాడి రైతులు నాణ్యమైన పాల సేకరణ చేసేందుకు దృష్టి కేంద్రీకరించాలని విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ దేవిదాస్ అన్నారు. శనివారం నవీపేట మండల కేంద్రంలో బీఎంసీ పాలశీతలీకరణ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాడి రైతు నాణ్యమైన పాలను విక్రయిస్తే వినియోగ దారులకు సైతం లాభం చేకూరుతుందన్నారు. తద్వారా డెయిరీకి మంచి పేరు వస్తుందన్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం పాడి రైతులకు అందజేసే పారితోషికాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బీఎంసీలో పాలను ఫిల్టర్ చేయాలని బీఎంసీ ఇన్‌చార్జి శంకర్‌గౌడ్‌కు ఆదేశాలు జారీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. బీఎంసీ శంకర్‌గౌడ్, రైతులు ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న విజయ డెయిరీ డీడీ దేవిదాస్

గురుకుల విద్యార్థుల విజ్ఞాన యాత్ర



మైసూరు ప్యాలెస్ వద్ద గురుకుల విద్యార్థులు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలోని వివిధ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, డిగ్రీ కళాశాల ఆరుగురు ఉపాధ్యాయులు వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన 32 మంది విద్యార్థినులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా శనివారం మైసూర్‌ను సందర్శించారు. మైసూర్‌లోని మహారాజ రాజ భవనం, బృందావన్ గార్డెన్, టిప్పు సుల్తాన్ ప్యాలెస్, శ్రీరంగపట్నం, సెయింట్ ఫినోమియా చర్చి, మైసూరులను సందర్శించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 294 మంది ప్రతిభావంతులైన విద్యార్థినులను, 42 మంది ఉపాధ్యాయులను భారత దర్శనం యాత్రకు ఎంపికయ్యారని ప్రాంతీయ సమన్వయ అధికారిణి సి.సింధు తెలిపారు. కార్యక్రమానికి రూపకల్పన చేసిన సంస్థ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.



ఎన్‌సీసీ కెడెట్లకు ట్రెక్‌లో శిక్షణ

నిజామాబాద్ స్పోర్ట్స్: నిజామాబాద్ 12వ ఎన్‌సీసీ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంబైండ్ యానివల్ ట్రైనింగ్ క్యాంప్ శిబిరంలో భాగంగా కెడెట్లకు ట్రెక్కింగ్‌పై శిక్షణనిచ్చారు. నాగారంలోని రాజారాం స్టేడియంలో జరుగుతున్న ఈ శిబిరంలో శనివారం సుమారు 220 మంది కెడెట్లతో శిక్షణ శిబిర ప్రాంగణం నుంచి ఖిల్లా రామాలయం వరకు తిరిగి శిబిరం వరకు ట్రెక్కింగ్‌ను నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం 108 అత్యవసర సేవలపై అవగాహన కల్పిస్తూ 108 సిబ్బందితో ప్రయోగాత్మక పద్ధతులను ప్రదర్శించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న క్షతగాత్రులను, బాధితులను సురక్షితంగా దవాఖానకు చేర్చి వారికి సరైన వైద్య చికిత్సను అందించేందుకు ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని సిబ్బందికి సూచించారు. ఇందులో ఈఎంటీ లాల్‌సింగ్, పైలెట్ గంగారాం 108పై అవగాహన కల్పించారు. నిజామాబాద్ 12వ తెలంగాణ ఎన్‌సీసీ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జ్యోతి ధవన్ నేతృత్వంలో ఈ శిక్షణ శిబిరం కొనసాగుతోంది.

కలెక్టరేట్‌లో పలు విభాగాలను పరిశీలించిన కొత్త కలెక్టర్

కలెక్టరేట్: నూతనంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్‌రావు శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఫిర్యాదుల నమోదు, సంబంధిత అధికారి సమాచారం పంపించిన తర్వాత పరిష్కార పరిశీలన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో సెక్షన్ ప్రగతిభవన్, వీడియో కాన్ఫరెన్సు, ఎన్ఐసీ కార్యాలయాలను పరిశీలించారు.

ప్రశాంత్‌రెడ్డి విస్తృత పర్యటన



హెలికాప్టర్‌లో బయలుదేరుతున్న వేముల ప్రశాంత్‌రెడ్డి

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో మిషన్ భగీరథ పనులను పరిశీలించారు. రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, సీఎంవో సెక్రటరీ స్మితా సబర్వాల్‌తో కలిసి ఆయా జిల్లాలో పనులను పరిశీలించారు. మిషన్ భగీరథ పనులను మరింత వేగిరం చేసి, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో ఆయన ప్రత్యేక హెలీకాప్టర్‌లో పర్యటించారు. రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత గల ఈ పథకం పనులను సీఎం ఆదేశాలతో ప్రశాంత్‌రెడ్డి హెలీకాప్టర్‌లో వెళ్లి పరిశీలించడం జిల్లా ప్రజల్లో, మిషన్ భగీరథ అధికార వర్గాల్లో ఆసక్తి కలిగించింది. త్వరలోనే వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి నిజామాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాల్లో సీఎం ఆదేశాల మేరకు ఇదే తరహాలో పర్యటించనున్నారు.

సమష్టి కృషితో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం



జైతాపూర్‌లో డ్రమ్ములు, బకెట్లను అందజేస్తున్న దృశ్యం

ఎడపల్లి : మండలంలోని జైతాపూర్ గ్రామంలో గ్రామస్తులందరి సమష్టి కృషితో నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందని మండలంలో మొదటి ఓడీఎఫ్ గ్రామంగా మార్చామని సర్పంచి లతాశ్రీ పేర్కొన్నారు. గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నీటి డ్రమ్ములను, బకెట్లను, చెత్త బుట్టలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో మరుగుదొడ్డి లేని ఇండ్లు లేవన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్‌ను దృష్టిలో పెట్టుకొని మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకు వచ్చారని ఆమె పేర్కొన్నారు. మరుగుదొడ్డి నిర్మాణం కోసం నిబంధనల ప్రకారం రూ.900 కాంట్రిబ్యూషన్‌గా చెల్లించినవారికి నీటిడ్రమ్ములను, బకెట్లను, చెత్త బుట్టలను, మగ్గులను అందజేసినట్టు ఆమె వివరించారు. ఐకేపీ మహిళా సమాఖ్య, గ్రామ పంచాయతీ వీటి నిర్మాణానికి విశేషంగా కృషిచేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ మహిళా సమాఖ్య గ్రామ అధ్యక్షురాళ్లు తీగుల పద్మ, ధనలక్ష్మి, పలువురు మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఆర్మూర్ మండలం ఆలూర్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేత షబ్బీర్‌అలీ, శాసనసభ ఉపప్రతిపక్షనాయకుడు జీవన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కీగౌడ్, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఆకుల లలిత, మాజీ స్పీకర్ సురేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఈరవత్రి అనిల్, గంగారాం, అరుణతార, మాజీ ఎమ్మెల్సీ ఆరికెల నర్సారెడ్డి, నాయకులు తాహెర్‌బిన్‌హుందాన్, మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

– ఆర్మూర్, నమస్తే తెలంగాణ

త్రీఆర్స్ అమలులో జిల్లా భేష్

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ : పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు జిల్లాలో త్రీఆర్స్ అమలుపై మానిటరింగ్ బృందాల పర్యటన ముగిసింది. జిల్లాలోని 27 మండలాల్లో ఏడు బృందాలు తనిఖీలు నిర్వహించారు. రీడింగ్, రైటింగ్, రివిజనింగ్ అనే అంశాల ప్రాతిపదికన శుక్ర, శనివారాల్లో 14 మండలాల్లో ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల నిర్వహణ పూర్తయిన తర్వాత సంబంధిత బృందం జిల్లా విద్యాశాఖాధికారి నాంపల్లి రాజేశ్‌తో సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో జిల్లాలోని మాక్లూర్ మండ లం చిన్నాపూర్ ప్రాథమిక పాఠశాల, వేల్పూర్ మండలం పడ్కల్ ప్రాథమిక పాఠశాల, రెంజల్ మండలం ఎన్‌హెచ్‌ఎస్ స్టోర్ పీఎస్ పాఠశాలల్లో అమలవుతున్న తీరు బాగుందని కితాబు ఇచ్చారు. జిల్లాలో విద్యాశాఖ సంచాలకుల ఆ దేశానుసారం బడి బ్యాగులు తగ్గించడంలో ప్రభుత్వ పాఠశాలల తీరు పర్వాలేదన్నారు. జిల్లాలోని బాల్కొండ, కమ్మర్‌పల్లి, మాక్లూర్, బోధన్, కేజీబీవీ, ఆర్మూర్ మోడల్ స్కూళ్లను తనిఖీ చేశారు. త్రీఆర్స్ విధానం అమల్లో జిల్లాలో 90 శాతం పనితీరు బాగుందన్నారు. ఇదే మాదిరిగా ముందు పనితీరును మెరుగుపర్చుకుంటే వందశాతం మంచి ఫలితాలను రాబట్టవచ్చునని కితాబునిచ్చారు. సంబంధిత నివేదికను పాఠశాల విద్యాశాఖ సంచాలకులకు అందజేయనున్నారు.

విధులకు హాజరుకాని వైద్యులపై కొరడా

ఖలీల్‌వాడీ : ప్రభుత్వ జనరల్ దవాఖానలో కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న పలువురు వైద్యులపై జీజీహెచ్ సూపరిండెంటెంట్ డాక్టర్ రాములు కొరడా ఝుళిపించారు. ఎనిమిది నెలల క్రితం కాంట్రాక్ట్ పద్ధతిన పని చేసేందుకు ప్రభుత్వ జనరల్ దవాఖానలో చేరిన పది మంది వైద్యులు విధులకు గైర్హాజరవడంతో పాటు నెల రోజులుగా సమాచారం లేకుండా విధులకు రాకపోవడంతో వారిపై చర్యలకు కారణమయిందని సూపరిండెంటెంట్ డాక్టర్ రాములు తెలిపారు.
వీరిలో వైద్యులు రాజేశ్వర్ (పాల్మనరీ మెడిసిన్) ఎస్ఆర్, రేవంత్, రాజశేఖర్(డీవీఎల్) ఎస్‌ఆర్‌లు, బి.సుజాత(ఓబీజీవై)ఎస్‌ఆర్, పి.శివరాజ్(ఈఎన్‌టీ)ఎస్‌ఆర్, సిహెచ్.శ్రీకాంత్, పూజారి ఉపేంద్ర, పూజారి గౌతమి (క్యాజువాలిటీ) జేఆర్‌లను విధుల ను నుంచి తొలగించాలని డీఎంఈకి సిఫార్సు చేసినట్లు సూపరిండెంటెంట్ వివరించారు. ఈ వైద్యులు కాంట్రాక్ట్ వైద్యులు కాబట్టి వారిని విధుల నుంచి తొలగించాలని సిఫార్సు చేయడం అంటే దాదాపు విధుల నుండి తొలగించినట్లేనని ఆయన వివరించారు. విధులను నిర్లక్ష్యం చేసే వారు ఎంతటి వారైన వారిపై చర్యలు తప్పవని సూపరిండెంటెంట్ అన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థినుల ఎంపిక



పోటీలకు ఎంపికైన బాల్కొండలోని కేజీబీఈ విద్యార్థినులు

బాల్కొండ : మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యార్థినులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. నిజామాబాద్‌లోని నాగారంలో జరిగిన వివిధ అథ్లెటిక్ పోటీల్లో తమ ప్రతిభను చాటి విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 8, 9 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయిలో వీరు పాల్గొంటారు. అండర్ 10, 12, 14 విభాగాల్లో వైశాలిని, లావణ్య, వినీల, పూజిత, భక్తి, శిరీష, డి.శిరీష, త్రిష, డి.త్రిష, వినీల, వైష్ణవి, వైశాలిని, పూజిత, రాణి ఉన్నారు. శనివారం పాఠశాలలో ఎంపికైన క్రీడాకారులను, స్పెషల్ ఆఫీసర్ చైతన్య శాంతి, పీఈటీ స్రవంతిలను రాష్ట్ర పరిశీలకులు వెంకటరమణరెడ్డి, బాల్కొండ ఎంఈవో రాజేశ్వర్ అభినందించారు.

ప్రభుత్వ డిగ్రీ విద్యార్థుల ఎంపిక

ఆర్మూర్ టౌన్ : ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈనెల 18న హైదరాబాద్‌లో తెలంగాణ కళాశాల విద్యాశాఖచే నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జిజ్ఞాస–2018 పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సఫ్దార్ ఆస్కారీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో 16 అంశాల్లో పోటీలు జరిగాయని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ఆరు అంశాల్లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, హిస్టరీ, ఇంగ్లిష్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కామర్స్‌లో చేసిన ప్రదర్శనలు ఎంపికయ్యాయని తెలిపారు.

ఇందూరు యువత సేవలు స్ఫూర్తిదాయకం



మాట్లాడుతున్న హన్మంత్‌రెడ్డి

నిజామాబాద్ స్పోర్ట్స్ : నిరంతం సమాజ సేవలు నిర్వహిస్తున్న ఇందూరు యువత సేవా కార్యక్రమాలు సమాజినికే స్ఫూర్తిదాయకమని ప్రముఖ న్యాయవాది పి.హన్మంత్ రెడ్డి అన్నారు. వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇందురు యువత ఆధ్వర్యంలో నగరంలోని స్వధార్ హోంలో మానవత్వపు మరో కోణం 2018 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ నిర్వహించేందుకు ముందుకు రావాలన్నారు. తమకు ఉన్న దాంట్లో నిరాధార పరిస్థితుల్లో ఉన్న వారికి సహకరించి చేయుత నందించాలన్నారు. ఈ సందర్భంగా స్వధార్ హోంలో ఉన్న వారికి బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు తాను చే స్తున్న సేవా కార్యక్రమాల ఉద్దేశాన్ని, భవిష్యత్తులో చేయనున్న కార్యక్రమాలను వివరించారు.
ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్ సుబెదార్, ఎన్‌వైకే ఇన్‌చార్జి కో ఆర్డినేటర్ రాంచంద్రరావు, హరిప్రసాద్, ఆరుణ, రాంచందర్ గైక్వాడ్, తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి ఇంటిగ్రేటెడ్ కోర్సుల పరీక్షలు ప్రారంభం

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : టీయూ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ కోర్సులు ఐఎంబీఏ, అప్లాయిడ్ ఎకనామిక్స్, ఫార్మా స్యూటికల్ కెమిస్ట్రీ విభాగాల్లో మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈనెల 20 నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య యాదగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ప్రజారోగ్యమే ప్రగతికి మూలం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో

ఖలీల్‌వాడీ : ప్రజారోగ్యమే ప్రగతికి మూలమని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకట్ అన్నారు. శనివారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆరోగ్య చైతన్య వేదిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఎంహెచ్‌వో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు వచ్చే రోగాలు వాటి నుంచి ఎలా కాపాడుకోవాలన్న విషయాలను వివరిస్తు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య చైతన్యవేదిక సభ్యులను అభినందించారు. అనంతరం ఆరోగ్య చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గణపురం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సహజ వనరులను పరిమితంగా వాడుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్, బోధన్ డివిజన్ ఆరోగ్య చైతన్య వేదిక కన్వీనర్లు వై.శంకర్, ఏ.యాదమ్మ, పద్మలత, ప్రతాప్ సింగ్, నవీన్, ఏవో శోభన్‌బాబు, దేవేందర్ పాల్గొన్నారు.

నేడు పురస్కారాల ప్రదానం

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ : భారతదేశ చరిత్రలోనే స్త్రీ విద్యను మొట్టమొదటి సారిగా ప్రవేశపెట్టిన ఘనత మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతులకు దక్కుతుందని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాడవేడి వినోద్‌కుమార్, మేడిదాల ప్రవీణ్‌గౌడ్ అన్నారు. తమ పొలంలోనే మామిడి చెట్లు నీడలో మొదటి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని కోరారు. ఆదివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారం, మహిళా ఉపాధ్యాయ సన్మాన సభను ఉదయం 10 గంటలకు నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ కవిత, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, విశిష్ట అతిథులుగా జడ్పీచైర్మన్ దఫేదార్ రాజు, నగర మేయర్ ఆకుల సుజాత, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, ఎమ్మెల్సీలు వీజీగౌడ్, ఆకుల లలిత, జేసీ రవీందర్‌రెడ్డి, డీఈవో నాంపల్లి రాజేశ్, కామారెడ్డి డీఈవో మధన్‌మోహ న్, గౌరవ అతిథులుగా బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీని వాస్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణరావు, బీసీ ఉద్యో గుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్సా ఆంజనేయులు తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమానికి బీసీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు టీయూ వలంటీర్లు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : ఢిల్లీ సమీక్ష నోయిడా ప్రాంతంలో నిర్వహించే నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు టీయూ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఎంపికైనట్లు ఎన్‌ఎస్‌ఎస్ కో– ఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణాబాయి తెలిపారు. టీయూలోని 103 ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల నుంచి అత్యు న్నత ప్రతిభ కనబర్చిన వలంటీర్లు అజారొద్దీన్, సాయిలు, గిరిజన ప్రభుత్వ కళాశాల నుంచి యోగేశ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్మూర్ నుంచి పవన్‌ను జాతీయ స్థాయి యువజనోత్సవాలకు ఎంపిక చేశా మన్నారు. యూత్ ఫెస్టివల్‌కు వెళ్తున్న వలంటీర్లను రిజిస్ట్రార్ శివశంకర్ అభినందించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు పొంది మొదటి సారిగా టీయూకి వచ్చిన కాకతీయ విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్ మనూజ దేవిని రిజిస్ట్రార్ ఆచార్య కె.శివశంకర్ శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డుగ్రహీత మాట్లాడుతూ.. ఈ అవార్డుతో తన అధ్యాపక వృత్తిలోనూ, పరిశోధనలోనూ, మహిళా సంక్షేమ దిశగా కృషి చేయడంలో బాధ్యత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ప్రతిజ్ఞలు చేయం..

పని చేసి చూపిస్తాం..



గ్రామస్తులకు అభివాదం చేస్తున్న ఎంపీ కల్వకుంట్ల కవిత



మాట్లాడుతున్న ఎంపీ కల్వకుంట్ల కవిత

మన ఊరు-మన ఎంపీ కార్యక్రమంలో ఎంపీ కల్వకుంట్ల కవిత



సమస్యలను నమోదు చేసుకుంటున్న ఎంపీ కవిత, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి : రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని, రైతుల అభ్యున్నతికి ఏమేమీ చేయాలో అన్నీ చేస్తున్నారని నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మాక్లూర్ మండలం మాణిక్‌బండార్‌లో శనివారం మన ఊరు- మన ఎంపీ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కొందరు గడ్డాలు పెంచి ప్రతిజ్ఞలు చేస్తారని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఉద్దేశించి ఆమె ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిజ్ఞలు చేయదని, ప్రజలకు అవసరమైె పను లు చేసుకుంటూ వెళ్తుందని అన్నారు. రైతులకు 24 గంటల కరెంటు, ఎకరా పెట్టుబడి కి రూ. 4వేలు ఆర్థిక సహాయం ఇచ్చిన సీఎంను ఎక్కడైనా చూశారా? అని అన్నారు. కరెంటు నుంచి సాగునీటి వరకు అన్ని విషయాల్లో రైతు పక్షపాతిగా ఆలోచించి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. పనిచేయాలనుకుంటున్నామని, రాజకీయం చేయాలని అనుకోవడం లేదన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దన్నారు. రైతులకు పెట్టుబడి, కరెంటు, నీళ్లు, ఎరువులు, విత్తనాలు అన్నింటి మీదా ఆలోచన చేసి అందిస్తున్న ప్రభుత్వం టీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఇతర పార్టీల నాయకులు వచ్చి చెప్పే మాటలను నమ్మవద్దని అన్నారు. చాలా మంది ఇప్పటి వరకు ప్రతిజ్ఞలు చేశారని, ప్రతిజ్ఞ చేసే అలవాటు లేదని పనులు చేసుకుంటూ పోతామని అన్నారు. కచ్చితం గా మానిక్‌బండార్ ప్రజలు సీఎం కేసీఆర్‌ను గుండెల్లో ఉంచుకుంటారనే విశ్వాసం నాకుందన్నారు.

తొలిసారి భరోసా ఇచ్చింది మానిక్‌బండార్ ప్రజలే..

నామినేషన్ వేసిన వెంటనే వచ్చింది మొట్టమొదటగా మానిక్‌బండార్‌కేనని, ఆదరించి, గెలిపిస్తామని చెప్పి మాకు భరోసా ఇచ్చారని ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. గ్రామస్తుల రుణం ఎప్పటికి తీర్చుకోలేనని, మీ ఆశీర్వాదంతోనే తాను పార్లమెంట్‌లో, తమ్ముడు జీవన్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడగలుగుతున్నామని అన్నారు. తెలంగాణ సాధనతోనే సీఎం కేసీఆర్‌తో సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాక ముందు మానిక్‌బండార్‌లో చాలా తక్కువ మందికి పింఛన్లు వచ్చేవని, రాష్ట్రం వచ్చిన తర్వాత 772 మందికి పింఛన్లు వస్తున్నాయని, ప్రతి నెల రూ. 8లక్షలు సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు కట్నంగా పంపుతున్నారని అన్నారు. తాగునీటి ఇబ్బంది లుండొద్దని మిషన్ భగీరథ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రూ. 2కోట్ల 89లక్షలతో మానిక్‌బండార్‌లో మిషన్ భగీరథ పనులు పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. దాదాపు రూ. 30కోట్ల పైచిలుకు పనులను మానిక్‌బండార్‌లో చేసుకోవడం జరిగిందన్నారు.

మానిక్‌బండార్‌పై ఎంపీ వరాలజల్లు...

మొట్టమొదటగా బాగా నచ్చింది బంజార భవన్ అని దానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తానని అన్నారు. రూ. 50లక్షలు ఇప్పటికి వరకు మంజూరైందని మరో రూ.60లక్షలు మంజూరు చేయించుకుంటామన్నారు. మండలంలోని 18 తండాల్లో ఒకటో, రెండో తండాలకు నిధులు కేటాయించామని, మిగతా తండాల్లో సేవాలాల్ దేవాలయాలకు నిధులు కేటాయిస్తామన్నారు. పులాంగ్ వాగు మీద బ్రిడ్జికి రూ. 3కోట్లు ఖర్చు అవుతుందని, ఎమ్మెల్యే దానిపై దృష్టి పెట్టారన్నారు. మహాలక్ష్మి వాగుగడ్డ వద్ద 160 పేద కుటుంబాలకు పట్టాలు లేవని, అతి త్వరలో వారికి పట్టాలు అందిస్తామన్నారు. మానిక్‌బండార్‌లోని ఎస్సీ,ఎస్టీ, బీసీ కాలనీల్లో సీసీ రోడ్లకు రూ.10 లక్షల చొప్పున, మహిళా భవనానికి రూ.10లక్షలు , మాదిగ సంఘానికి రూ. 8లక్షలు, మాల సంఘానికి రూ. 8, షాదీఖాన రూ. 10లక్షలు, సెంట్రల్ లైటింగ్‌కు రూ.20 లక్షలు ఖర్చవుతాయని, వీటన్నింటిని త్వరలోనే నిర్మించుకుందామని అన్నారు. సుమారు 200 మందికి ఇండ్లు లేవని తప్పకుండా సీఎం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. పాఠశాల, ఆర్టీసీ కమ్యూనిటీ హాల్, మహిళా భవనం, అంగన్‌వాడీ కేంద్రం, పార్కు నిర్మాణం, శ్మశాన వాటిక అన్నింటిని మంజూరు చేస్తున్నానని ఎంపీ కవిత అన్నారు. శ్రీనివాస్ నగర్ కాలనీలో మురికి కాలువలు, పాఠశాల ప్రహరి నిర్మించడానికి నిధులు కేటాయిస్తామన్నారు. యువజన సంఘ భవనాన్ని త్వరలో మంజూరు చేస్తామన్నారు. మానిక్‌బండార్ తండా పాఠశాల ప్రహరి నిర్మాణానికి రూ. 10లక్షలు , ఎస్టీ కమ్యూనిటీ హాల్‌కు రూ. 10లక్షలు, పశువుల తొట్టెల నిర్మాణానికి రూ. 5లక్షలు, విద్యుత్ స్తంభాల కోసం రూ. 6లక్షలు, ట్యాంక్ నిర్మాణానికి రూ. 10లక్షలు, మహిళా సంఘానికి రూ. 5లక్షలు మంజూరు చేస్తున్నానని అన్నారు.



మహిళా సంఘాలకు చెక్కు అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఫుట్‌బాల్ టోర్నీకి సహకరిస్తా..



జిల్లా జట్టు జెర్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ స్పోర్ట్స్: జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నీకి అవసరమైన నిధులను సమకూర్చి టోర్నీ విజయవంతానికి పూర్తిస్థాయి సహకారం అందిస్తానని నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో శనివారం వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నీ వివరాలను సంఘం బాధ్యులు వివరించారు. ఈ నెల 9 నుంచి 12 వరకు నాగారంలోని రాజారాం స్టేడియం, పోలీస్ పరేడ్ మైదానాల్లో నిర్వహించే ఈ టోర్నీలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 200 మంది క్రీడాకారులు, 50 మంది అఫీషియల్స్ పాల్గొంటున్నారని తెలిపారు. టోర్నీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా విశిష్ఠ , నగర మేయర్ ఆకుల సుజాత గౌరవ అతిథులుగా హాజరవుతున్నారని వివరించారు. అనంతరం రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొంటున్న జిల్లా జట్టు సభ్యులకు ఎంపీ క్రీడా దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, ఎమ్మెల్యేలు బిగాల గణేశ్ గుప్తా, ఆశన్న గారి జీవన్‌రెడ్డి, నగర మేయర్ ఆకుల సుజాత, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, నెడ్‌క్యాప్ చైర్మన్ అలీం, జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహ్మద్ షకీల్, ఖలీల్ అహ్మద్, నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలకు అభివృద్ధి చేతకాదు

ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

మాక్లూర్ : కాంగ్రెస్ నేతలకు అభివృద్ధి చేయడం చేత కాదని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా, ప్రస్తుతం ఎమ్మెల్సీగా పనిచేస్తున్న నాయకురాలు మానిక్‌బండార్ అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. మన ఊరు-మన ఎంపీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మానిక్‌బండార్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలకు కళ్లు దిమ్మతిరుగుతున్నాయని తెలిపారు. రైతులకు ఎకరాన రూ.8వేల పెట్టుబడి, రూ.లక్ష రుణమాఫీ, 24 గంటల విద్యుత్తు సరఫరా, చెరువుల అభివృద్ధి, మిషన్ భగీరథ, ఎర్రజొన్న రైతులకు రూ.11 కోట్ల బకాయిలు ఇచ్చిన ఘనత తమదేనన్నారు. పసుపుబోర్డు ఏర్పాటుకు ఎంపీ కవిత కృషి చేస్తున్నారని, ఏడు రాష్ట్రాల్లో తిరిగి నాయకులను ఒప్పించారని అన్నారు. గ్రామాభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేశామన్నారు. కల్లబొల్లి కాంగ్రెస్ నాయకులు దివాళాకోరు మాటలు మాట్లాడుతున్నారని, వారిని తరిమికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి దాదన్నగారి విఠల్‌రావు, ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాస్త ప్రభాకర్, యువ నాయకుడు ఆకుల రజినీశ్, సర్పంచి రాంకిషన్, గుగ్గిలం రాజేశ్వర్‌గౌడ్, ఎంపీపీ శిరీష, జడ్పీటీసీ లత, పీర్‌సింగ్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, పురుషోత్తం, రమేశ్, ఆకుల విజయ, ఎంపీటీసీ హైమద్, నర్సాగౌడ్, చింతలమోహన్, ప్రభు, కో-ఆప్షన్‌గౌస్, సత్యం, అడేందర్, రంజిత్, అశోక్, మహేందర్, మైబూబ్, అశోరెడ్డి, సుబ్బారావు, గణపతినాయక్ పాల్గొన్నారు.

ఎంపీకి , ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

మాక్లూర్ : మన ఊరు-మన ఎంపీ కార్యక్రమానికి ఎంపీ కవిత, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి గ్రామస్తులు, సర్పంచి ఆకుల రాంకిషన్, యువ నాయకుడు ఆకుల రజినీశ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆదిలాబాద్ నుంచి వచ్చిన బ్యాండ్‌బాజాలు, ఆయా గ్రామాల నుంచి వచ్చిన సైడ్ డప్పులతో పాటు, మహిళల మంగళహారతులతో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. పటాకులు పేలుస్తూ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలో పద్మశాలీ భవనానికి ఎమ్మెల్యేతో కలిసి భూమిపూజ చేశారు. పాఠశాలకు చేరుకోగానే విద్యార్థులు, యువతులు పూలవర్షం కురింపించారు. స్థభాస్థలికి చేరుకున్న ఎంపీ పాఠశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. కార్యక్రమంలో ఎంపీపీ శిరీష, జడ్పీటీసీ లత, ఆకుల విజయ, ఎంపీటీసీ దేవి పాల్గొన్నారు.

